LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM Visit Internet Edition @ www.zaminryot.com "e-mail : editor@zaminryot.com"

జమీన్‌రైతు

D.R. UTTHAMA ★★★ HOTEL

డి.ఆర్. ఉత్తమలో
విందుల పసందు

- వెజిటేరియన్ భోజనం Rs. 59/-
- నాన్ వెజిటేరియన్ భోజనం Rs. 74/-
- ప్రతి ఆదివారం నెల్లూరు స్పెషల్ వుడ్‌తో బఫే లంచ్ రూ. 160/- లకే (అన్ని టాక్స్‌లతో కలిపి).

Signature Club Members only avail 20% Discount.

Phones : 317777 - 10 Lines

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు సంపుటి : 73 సంచిక : 11 15.3.2002 శుక్రవారం 12 పేజీలు వెలపుటి : రూ.3.00లు జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

కలకలం సృష్టించిన నెల్లూరీయుల రంగప్రవేశం

ఒక్క సంతకం దొరికివుంటే ఎమ్మెల్యే కృష్ణయ్య రాజ్యసభ ఎన్నికలను రంజుగా మార్చి వుండేవాడు!

రాజ్యసభ ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థులుగా పోటి చేయడానికి ఇద్దరు నెల్లూరీయులు చేసిన ప్రయత్నం ఫలించి వుంటే రాజకీయం రంజుగా వుండేది. కొద్దిలో తప్పి పోయింది.

ఆత్మకూరు ఎమ్మెల్యే బొల్లినేని కృష్ణయ్య 14తేది ఉదయం వున్నట్లుండి రాజ్యసభకు స్వతంత్ర అభ్యర్థిగా పోటి చేయాలనే సంకల్పం వెలిబుచ్చాడు. ఆయనకు అటు తెలుగుదేశం నుంచి, ఇటు కాంగ్రెస్ నుంచి కూడా విపరీతమైన ఆదరణ లభించింది. దాదాపు యాభై మంది తెలుగుదేశం అసమ్మతి ఎమ్మెల్యేలు ఒకరికి తెలియకుండా ఒకరుగా వచ్చి ఆయన్ను కల్సి, ప్రోత్సాహం అందించారు. పది పదిహేను మంది కాంగ్రెస్ వాదులు మీరు నిలబడండి, మా మద్దతు వుంటుంది అని అభయ మిచ్చారు.

రాజ్యసభకు నామినేషన్ వేయ డానికి కనీసం 10 మంది ఎమ్మెల్యేలు ప్రతిపాదించాలి. మజ్లిస్ నలుగురు, తెలంగాణా వాదులు ముగ్గురు, సిపిఎం ఇద్దరు అందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. మిగిలిన ఒక సంతకం చేయడానికి ఒక ఒంగోలు జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యే సిద్ధపడ్డాడు. ఆయనతో పాటు మరొక ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పెన్ను పట్టుకుని ముందుకు వచ్చారు. దానితో పోటికి ఇబ్బందులు వుండవన్పించింది. కాని చివరి నిముషంలో సిపిఎం సభ్యులు వెనక్కు తగ్గడంతో మొత్తం కథ తిరగబడింది. పొలిట్ బ్యూరో గ్రీన్ సిగ్నల్ అందలేదని వారు తప్పించుకున్నారు. అప్పటికే సమయం మించి పోయింది. సంతకం పెట్టడానికి సిద్ధపడిన ఇద్దరు కాంగ్రెస్ వాదులలో ఒకాయన ఇంటికి వెళ్లిపోయాడు. ఒకే ఒక్క సంతకం కొరతతో - 9 మంది ప్రతిపాదనలతో సిద్ధమైన నామినేషన్ పత్రం వృధా అయిపోయింది.

కృష్ణయ్య పోటి అని తెలియగానే ఎమ్మెల్యేలలో ఎంత కోలాహలమో చెప్పలేము. తెలుగుదేశం వాదులలో మరి గొప్ప సంతోషం. ఎన్నిక జరిగితే ముఖ్యమంత్రి తమను ప్రాధేయపడక తప్పదన్నది వారి ఆనందానికి కారణం. తెలుగుదేశానికి నాలుగు స్థానాలకు కల్సి



కావల్సిన 168 ఓట్ల కంటే పాతిక ఓట్లు అదనంగా వున్నప్పటికి; రిస్క్ తీసుకోవడం ఇష్టలేని చంద్రబాబు పది రోజులపాటు తమను ఇంటి అల్లుళ్ల వలె చూడక తప్పదన్న భావన వారిని

తొరవ 7వ పేజీలో

కాంగ్రెస్ పెద్దల దిమ్మతిరిగింది!

కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థుల ఎంపిక రాష్ట్ర నాయకులందరికీ పెద్ద షాక్ క్రిందే లెక్క. అలవాటైన ఢిల్లీ పెద్దలకు భిన్నంగా జరిగింది ఈ సారి నిర్ణయం. సోనియాగాంధీ పెత్తనానికి వచ్చినప్పటి నుంచి ఇటువంటి పదవుల పంపకంలో ఆమె కంటే ఆమె అంతేవాసుల అనుగ్రహం ముఖ్యంగా పరిగణింపబడుతున్నది. అంబికా సోని, జార్జ్, మోతీలాల్ ఓరా వంటి వారు తనకు అందించే సమాచారం ఆధారంగా నిర్ణయాలు తీసుకునే వారు సోనియాగాంధీ. అందువల్ల ఈ అంతేవాసుల దగ్గర ఎవరికి ఎక్కువ సాన్నిహిత్యం, చనువు వుంటే వారిది పైచేయి అవుతుండేది. కాని ఈసారి ఆ పప్పులేవీ వుడకలేదు. ఇటు రాష్ట్ర నేతలను, అటు ఢిల్లీలోని తన ఆంతరంగికులను ప్రక్కనపెట్టి స్వయం నిర్ణయం తీసుకున్నారు సోనియాగాంధీ.

గెలవగల్గిన రాజ్యసభ స్థానాలు రెండంటే రెండు; కాని రెండు పదుల మందికి పైగా కాంగ్రెస్ వాదులు వీటికోసం తాపత్రయపడ్డారు. వారం పది రోజుల పాటు ఢిల్లీలో ఒకటే సందడి. ఎపి భవన్‌లో తిరునాళ్ల జరుగుతున్నట్లే వుండింది పరిస్థితి. శివశంకర్, వెంకటస్వామి, వి.హనుమంతరావు, చనుమోలు వెంకటరావు, విఠల్‌రావు, జె.డి.శీలం, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, చక్రపాణి, రాయపాటి సాంబశివరావు, డక్కన్‌క్రానికల్ వెంకట రామిరెడ్డి, పిన్నమనేని కోటేశ్వరరావు, డాక్టర్ రామచంద్రరావు, పిసిసి అధ్యక్షుడు సత్యనారాయణరావు, కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, లక్ష్మీదేవమ్మ, సరోజిని పుల్లారెడ్డి... ఇట్లా పేర్లు చెప్పుకుంటూ పోతే పాతికమందిపైనే కన్పడుతున్నారు ఢిల్లీ బజారులో. ఎవరి ప్రయత్నం వారిది; ఎవరి దారులు వారివి. పిసిసి అధ్యక్షుడు సత్యనారాయణరావు, సిఎల్పీ

తొరవ 12వ పేజీలో

జయప్రద అందం ముఖంమొత్తిందా?

రాజ్యసభ ఎన్నికల పర్వం సాఫీగా ముగిసింది. ఇటు తెలుగుదేశం అటు కాంగ్రెస్ సభ్యుల ఎంపిక, ఎన్నిక సుకరంగా జరిగిపోయింది. అలుకలు, అసంతృప్తులు లేవనికాదు; కాని వాటి తీవ్రత చెప్పుకోదగినంతగా లేదనడం నిజం. లోలోపల ఎంత కడుపు మంట రగులుతున్నా రెండు పార్టీల ఎమ్మెల్యేలు, నేతలు నవ్వు ముఖంతో నామినేషన్ల తతంగానికి హాజరైనారు.

తెలుగుదేశం పార్టీలో తానే సర్వాధికారని, తన మాట అందరికీ శిరోధార్యమని నిరూపించుకున్నాడు చంద్రబాబు నాయుడు. సినీ నటి జయప్రదకు పార్టీలో మొదటి నుంచి ఎంతో ప్రాధాన్యత వుంది. ప్రతి ఎన్నికలలో గ్రామ గ్రామం గంగిరెద్దు వలె తిప్పేవారామెను. ఉప ఎన్నికలలో కూడా ఆమె గ్లామర్‌ను సద్వినియోగం చేసుకోవడం అలవాటు చంద్రబాబుకు. గతంలో మద్యపాన నిషేధం రద్దు ఉత్తర్వులు ప్రమాదంలో పడినప్పుడు జయప్రద తన వ్యక్తిగత త్యాగంతో ప్రభుత్వాన్ని గట్టెక్కించిందన్న వదంతి కూడా వుంది. ఇప్పుడామె గ్లామర్‌కు పూర్వ జనాదరణ లభించలేదని కాబోలు, పాత చొక్కా తీసి పారేసినంత సులభంగా ప్రక్కకు విసిరేశాడు చంద్రబాబు. ఆమె పరిస్థితి చూస్తే జాలి పడని వారు లేరు - తెలుగుదేశం పార్టీలో.

లాల్‌జాన్‌బాషా, ఆకారపు సుదర్శన్, ఎస్పీ దుర్గ, రావుల చంద్రశేఖర రెడ్డిలకు చంద్రబాబు అనుగ్రహం లభించింది. వీరిలో దుర్గ ఎంపిక అనూహ్యమైనది. చిత్తూరు జిల్లాకు చెందిన దుర్గ - భువనేశ్వరి దేవికి సన్నిహితురాలు. వారి హెరిటేజ్ ఫుడ్స్ కంపెనీలో దుర్గ భర్త ఎస్పీ రామకృష్ణ ఒక డైరక్టర్ కూడా. ఈ వ్యాపార బంధం ఆమెకు అదృష్టం వరించి పెట్టింది. కమ్మకులం అంటే కోస్తా ప్రాంతం మాత్రమే అనే

తొరవ 7వ పేజీలో

శుభాభినందనలు





మాకు మాతృసమానురాలు, వెంకటగిరి శాసనసభ్యురాలు

శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మి గారు

జాతీయ స్థాయిలో తన సేవలకు గుర్తింపుగా
ఇందిరాగాంధి ప్రియదర్శిని అవార్డు స్వీకరించిన
శుభసందర్భంలో మా హృదయపూర్వక శుభాభినందనలు.

పి. మేరిగ్రేస్, సుప్రియా గ్రూప్‌లీడర్
డా. కె. ఉషాకిరణ్, MBBS., DGO., Nellore
టి. బాలసుధాకర్
మునిసిపల్ కౌన్సిలర్, కవ డెకరేటర్స్ భీమసి

ఆల్ ఇండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్
(హైదరాబాద్)లో ప్రశంసలందుకున్న
నెల్లూరు వారి

నీరజ ప్రింట్స్



ఎగ్జిబిషన్ కమ్ సేల్


బ్లాక్ ప్రింట్, కడియా ప్రింట్, బాతిక్, పెయింటింగ్ మరియు
హ్యాండ్‌వర్క్, కాటన్, ఖాదీ, కోటా, ఆర్గండి శారీస్ మరియు
డ్రస్ మెటీరియల్స్ ఎగ్జిబిషన్ కమ్ సేల్

20% డిస్కౌంట్

టి.వి.యస్. కళ్యాణ సదన్‌లో
ట్రంకురోడ్డు, నెల్లూరు.
మార్చి 14 నుండి 18 వరకు

కొన్ని రకముల చీరలు రూ.200/-లకే

తనను తేలికగా తీసుకున్న వారందరి వెన్నులో చలి పుట్టించిన సుబ్బరామిరెడ్డి!



రుద్రాభిషేక నిర్వహణలో పూజారి పాత్ర పోషిస్తున్న తిక్కవరపు సుబ్బరామరెడ్డి

నవ్వినా నాపు చేను పండుతుంది అన్న సామెతను నిజం చేసాడు తిక్కవరపు సుబ్బరామరెడ్డి గారు. రాజ్యసభ అభ్యర్థిత్వానికి సునాయాసంగా టిక్కెట్ తెచ్చుకోవడంలో ఆయన చూపిన రాజకీయ చాణక్యం రాష్ట్ర కాంగ్రెస్ వాదులందరికీ దిమ్మతిరిగేట్లు చేసింది.

సుబ్బరామరెడ్డి గారి రాజకీయ పద్ధతులను ప్రస్తావించుకుని, నవ్వుకోవడం రాష్ట్ర రాజకీయ వాదులందరికీ అలవాటు. ఒకటికి రెండు సార్లు విశాఖపట్నం వంటి మినీ కాస్మోపాలిటన్ నియోజకవర్గం నుంచి లోక్‌సభకు పెద్ద మెజార్టీతో ఎన్నికైనా, జాతీయ కాంగ్రెస్ కమిటీలో కార్యదర్శిగా, పత్రికా వ్యవహారాల ఇన్‌ఛార్జిగా నియమితుడైన సుబ్బరామరెడ్డిని సీరియస్ పొలిటీషియన్‌గా పరిగణించడానికి ఇష్టపడే వారు కాదు ఎవరూ. ఇప్పటి రాజ్యసభ ఎంపిక లోనూ సుబ్బరామరెడ్డి పర్యటనలను పెద్దగా పట్టించుకోలేదు. కాని ఆయన మాత్రం కీలెరిగి వాతపెట్టినట్లు, ఢిల్లీ రాజకీయ దర్బారులో కీలకం కనిపెట్టి సాధించారు.

ఈ దెబ్బతో సుబ్బరామరెడ్డి ప్రాభవం పెరిగిపోయింది. ఏ వర్గానికి అనుబంధితుడు కాకపోయినా, రాష్ట్రంలోని అగ్ర కాంగ్రెస్ వాదుల సరసన ఆయనకు పీట వేయక తప్పదు.

ఆంధ్ర కాంగ్రెస్ వాదులకు తిక్కవరపు సుబ్బరామరెడ్డికి చాలా తేడా! తమ తమ నియోజకవర్గాలు, జిల్లాలో పార్టీ పెత్తనం వశం చేసుకోవడం; ఢిల్లీలో ఏదో ఒక ఆధారం దొరకపుచ్చుకుని వారి ద్వారా తమ టిక్కెట్లు, పదవులు తెచ్చుకోవడం; రాష్ట్ర కాంగ్రెస్‌లో ఏదో ఒక వర్గానికి అనుబంధితులు కావడం లేకుంటే తామే ఒక వర్గంగా చలామణి కావడం మన కాంగ్రెస్ వాదుల పద్ధతి. ఇందుకు పూర్తి భిన్నం సుబ్బరామరెడ్డి ధోరణి. రాష్ట్రంలో ఏ వర్గంలోనూ సుబ్బరామరెడ్డి వుండడు; తనకు ఒక వర్గం ఏర్పర్చుకోవాలన్న కోరిక అసలే వుండదు. రాష్ట్రం వరకు అందరితోనూ అంటీ ముట్టనట్లు ప్రవర్తించడం; ఢిల్లీలో మాత్రం ప్రతి ఒక్కరితో నిత్య సంబంధాలు కొనసాగించడం ఆయన పద్ధతి. ఆ సంబంధాలు కేవలం రాజకీయాలకు మాత్రమే పరిమితం కాదు. జాతీయ స్థాయి పత్రికా సంపాదకులు, విలేఖర్లు, ప్రపంచ వ్యాప్త దౌత్య నేతలు, రాయబారులు, దేశంలోని పారిశ్రామిక వేత్తలు, ఢిల్లీలోని వున్నతాధికారులు, బొంబాయి సినిమా రంగం ప్రముఖులు, విశాఖలోని

తొరవ 7వ పేజీలో

రాజ్యలక్ష్మమ్మకు ఢిల్లీ రాజదర్బారు పురస్కారం

వెంకటగిరి ఎమ్మెల్యే శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మకు ఇందిరా గాంధీ ప్రియదర్శిని అవార్డు సత్కారం లభించింది. 8తేది మధ్యాహ్నం ఢిల్లీలోని నేషనల్ మ్యూజియం ఆడిటోరియంలో గంభీరంగా జరిగిన సభలో ఆమెకు ఈ అవార్డు అందజేశారు. 8తేది అంతర్జాతీయ మహిళా దినోత్సవం. ఆ సందర్భంగా మహిళలకు ఆమె చేసిన కృషికి గుర్తింపుగా, మహిళా రాజకీయాలలో ఆమె సాధించిన ప్రాధాన్యతకు గౌరవంగా ఈ అవార్డు అందజేశారు. నేషనల్ యూనిటీ కాన్ఫరెన్స్ అనే సంస్థ ఈ పురస్కారం జరిపింది. ప్రతి సంవత్సరం ఇందిరమ్మ పేరిట మహిళా దినోత్సవం నాడు ఈ అవార్డులు అందించడం ఆ సంస్థకు సాంప్రదాయమట. మదర్ థెరిస్సా నుంచి అబ్దుల్ కలాం వరకు, లతా మంగేష్కర్ నుంచి సోనూఫ్రికా మహిళా రాయబారి వరకు ఎందరో ప్రముఖులు గతంలో ఈ అవార్డు అందుకున్నారు. ఈ ఏడాది కూడా రాజ్యలక్ష్మమ్మతో పాటు రాజస్థాన్ మాజీ మహిళా సంక్షేమ మంత్రికి కూడా ఈ



కేంద్ర మాజీమంత్రి వసంత్‌సాఠే చేతుల మీదుగా ఇందిరాగాంధీ ప్రియదర్శిని అవార్డు స్వీకరిస్తున్న వెంకటగిరి ఎమ్మెల్యే నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ

అవార్డు అందజేశారు. 8తేది అంతర్జాతీయ మహిళా దినోత్సవం. ఆ సందర్భంగా మహిళలకు ఆమె చేసిన కృషికి గుర్తింపుగా, మహిళా రాజకీయాలలో ఆమె సాధించిన ప్రాధాన్యతకు గౌరవంగా ఈ అవార్డు అందజేశారు. నేషనల్ యూనిటీ కాన్ఫరెన్స్ అనే సంస్థ ఈ పురస్కారం జరిపింది. ప్రతి సంవత్సరం ఇందిరమ్మ పేరిట మహిళా దినోత్సవం నాడు ఈ అవార్డులు అందించడం ఆ సంస్థకు సాంప్రదాయమట. మదర్ థెరిస్సా నుంచి అబ్దుల్ కలాం వరకు, లతా మంగేష్కర్ నుంచి సోనూఫ్రికా మహిళా రాయబారి వరకు ఎందరో ప్రముఖులు గతంలో ఈ అవార్డు అందుకున్నారు. ఈ ఏడాది కూడా రాజ్యలక్ష్మమ్మతో పాటు రాజస్థాన్ మాజీ మహిళా సంక్షేమ మంత్రికి కూడా ఈ పురస్కారం అందుకున్నారు. పశ్చిమ బెంగాల్, ఢిల్లీ, భోపాల్, పూనా, లక్నో తదితర ప్రాంతాలకు చెందిన మరికొంత మంది మహిళలకు, సంఘంలో వివిధ రంగాలలో తమ ప్రత్యేకతను చాటుకున్న ప్రసిద్ధ వ్యక్తులకు కూడా ఇదే వేదిక మీద సత్కారం జరిగింది.

అవార్డు కంటే అందుకోసం ఏర్పాటు చేసిన సభ ఎంతో హుందాగా వుండింది. ఇద్దరు మాజీ గవర్నర్లు -

తొరవ 6వ పేజీలో

నెల్లూరు జిల్లా స్కాంపి మరియు టైగర్ రొయ్య రైతులకు శుభవార్త!

గోల్డన్ స్కాంపి ఫీడ్స్ వారి


రొయ్యల మేతలు పరిచయ శుభవార్త!

ఐదేశీ మేతలకు ధీటైన మేతలు

విదేశీ ముడిపదార్థములతో, విదేశీ "డై" లతో మా ఆటోమేటిక్ రొయ్యల మేత తయారు చేయు ప్యాక్టరీ నందు తయారు చేసి విడుదల చేయుచున్నాము.

మా రొయ్యల మేతలులోని ప్రత్యేకతలు

★ నూటికి నూరుశాతం జీర్ణత.
★ సంపూర్ణ ఆహార వినియోగము.
★ తక్కువ విసర్జన, పాల్యూషన్ నివారణ.
★ శీఘ్రగతిన పెరుగుదల.
★ అధిక శరీరబరువు.
★ అధిక రోగ నిరోధక శక్తి కలిగి ఉండుట.
★ నీటిలో మూడు గంటల స్టెబిలిటీ.
★ మా మేత నందు యాంటిబయోటిక్స్ నిషేదించబడియున్నాము.
★ మా మేతలు ఆయుర్వేద వనమూలికలు, విటమిన్స్ మరియు ఎంజైమ్స్‌తో తయారు చేయబడినది.



టైగర్ ఫీడ్ పోషక విలువ

PROTEIN: ప్రొటీన్	: 45%	Kg. Rs. 25/-
FAT : కొవ్వు	: 5%	20Kgs. PACKING
FIBER : పీచుపదార్థం:	2%	Rs. 500/-(బస్తా)

స్కాంపి ఫీడ్ పోషక విలువ

PROTEIN: ప్రొటీన్	: 31%	Kg. Rs. 15/-
FAT : కొవ్వు	: 4%	25Kgs. PACKING
FIBER : పీచుపదార్థం:	5%	Rs. 375/-(బస్తా)

మా మేతలు గత ఆరునెలలుగా కొంతమంది రైతు సోదరులచే ప్రయోగాత్మకంగా ఉపయోగించి మంచి ఫలితాలు వచ్చిన తరువాత, మిగిలిన నెల్లూరు జిల్లా రైతు సోదరులకు తెలియజేస్తున్నందులకు సంతోషిస్తున్నాము.

గమనిక :- మా మేతలు మా ఫ్యాక్టరీ నందు మాత్రమే లభిస్తాయి. మాకు ఎక్కడ డీలర్లు లేరు. గమనించగలరు.

టైగర్, స్కాంపి ఫీడ్ మీ ఫార్ములాతో కూడా జాబ్ వర్క్ చేసి ఇవ్వబడును.

మీ .. యం. సుధాకర్ రెడ్డి

గోల్డన్ స్కాంపి ఫీడ్స్

సత్యనారాయణ వేబ్రిడ్జి ఎదురుగా, జ.ఎన్.టి. రోడ్,
పెద్దపడుగుపాడు - 524 137, కోవూరు (మం), నెల్లూరు జిల్లా.
ఫోన్స్: (08622) 50606, 50406 (O), సెల్: 98490 48752.

UK ADS, Ph:329873

పెండ్లి సందళ్ల సందర్భముగా

మెగా షోరూమ్ నెల్లూరు చందన బ్రదర్స్ వారి లక్షల విలువగల పెండ్లి కానుకలు

ఇదే మా ఛాలెంజ్ : 15.3.2002 నుండి ప్రారంభం

అందరిలా రేట్లు పెంచి గిఫ్ట్‌లు ఇవ్వడం లేదు. నిజమైన తగ్గింపు ధరలకే ఈ బహుమతులు ఇస్తున్నాము.
స్వయంగా విచ్చేసి ధరల తేడా గమనించండి! మార్కెట్‌రేట్ల కన్నా తగ్గింపు ధరలకే ఛాలెంజ్ అమ్మకాలు

ప్రతిరోజూ సరికొత్త స్టాకుతో అత్యాధునిక ఫ్యాన్సీ, పట్టుచీరలతో మీ ముందుకు వస్తున్న నెల్లూరు చందన బ్రదర్స్ వారి పెళ్లి పట్టుచీరలు

ప్రతి రూ.2000/- కొనుగోలుపై ఒక జిప్ సూట్‌కేస్
ప్రతి రూ.4000/- కొనుగోలుపై బంగారునాణెం లేదా గిఫ్ట్‌ప్యాక్
ప్రతి రూ.6000/- కొనుగోలుపై ఒక వాటర్ ఫిల్టర్
ప్రతి రూ.10000/- కొనుగోలుపై ఒక టైటాన్ గోల్డ్‌వాచ్ (సోనాటా)
ప్రతి రూ.15000/- కొనుగోలుపై ఒక మిక్సర్ గ్రైండర్
ప్రతి రూ.20000/- కొనుగోలుపై ఒక 6 x 4 కాట్
ప్రతి రూ.25000/- కొనుగోలుపై ఒక గోల్డ్ రింగ్
ప్రతి రూ.30000/- కొనుగోలుపై ఒక గోద్రేజ్ లాంటి బీరువా
ప్రతి రూ.40000/- కొనుగోలుపై ఒక వాషింగ్ మిషన్ & డ్రైయర్
ప్రతి రూ.50000/- కొనుగోలుపై ఒక బంగారునగలు
ప్రతి రూ.60000/- కొనుగోలుపై ఒక కలర్ టి.వి.

డిస్కౌంట్ కార్డుల వారికి బహుమతులు వర్తించవు.



చందన బ్రదర్స్
లేడీస్ & జంట్స్ క్లాత్ షోరూమ్
జ.టి. రోడ్, ఫోన్: 323420
నెల్లూరు

ALL BANK CARDS ACCEPTED

లక్కీడ్రా కాదు ప్రతి కొనుగోలుపై స్పాట్ గిఫ్ట్ డెలివరీ
స్వయంగా విచ్చేసి ధరల తేడాను గమనించండి.

Raji Ads, Ph: 327721

ఎవరికోసం ఈ ప్రభుత్వం?

మన రాష్ట్ర ప్రభుత్వం నడుస్తున్న తీరు చూస్తుంటే మనం వున్నది ప్రజాస్వామ్య వ్యవస్థ లోనేనా అన్న సందేహం కల్గుతున్నది. నారా చంద్రబాబు నాయుడు నిజంగా ఎన్నికైన ముఖ్యమంత్రా లేక ఒక నూతన రాచరిక వ్యవస్థకు ప్రతినిధా అన్న అనుమానం కూడా కల్గుతున్నది.

ప్రజాస్వామ్య వ్యవస్థ అంటే ప్రజలకు జవాబుదారీగా వుండాలి. ప్రజలకు పూచీ అంటే ప్రతి పౌరుడికి సమాధానం చెప్పాలని లేదా ప్రతి పౌరుడి వాదనను విని, తదనుగుణంగా పనిచేయాలని అర్థం కదా? అందుకు తగిన వేదికలు వ్యవస్థలో అంతర్లీనంగా వుంటాయి. శాసనసభ అస్తిత్వం లోని పరమార్థం అదే. ప్రజలచేత ఎన్నికైన ప్రతినిధులు సభలో ప్రజల వాణి విన్పిస్తారు; తప్పులు జరిగినప్పుడు ప్రభుత్వాలను నిలదీస్తారు. ప్రజాప్రతినిధులు చెప్పేది వినడం, తప్పులకు సమాధానాలు చెప్పి సరిదిద్దుకోవడం ప్రభుత్వ బాధ్యత. అట్లానే పత్రికలు కూడా. ప్రజలకు ప్రభుత్వానికి చట్ట సభల వలె పత్రికా రంగం కూడా ఒక వారధి వంటిది. వెయ్యి తుపాకుల కంటే నాలుగు పత్రికలు చూసి తాను భయపడతానని ఒకనాటి ప్రపంచ నియంత నెపోలియన్ ప్రకటించాడొకసారి. ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికల పాత్ర, ప్రభావం, పలుకుబడి తిరుగులేనివి.

అయితే దురదృష్టవశాత్తు ఈ రెండు ప్రధాన రంగాలకు ఆంధ్ర దేశంలో పూచికపుల్ల విలువ కూడా దక్కడం లేదు. కాకులు అరుస్తూనే వుంటాయి, కరవాడు ఎండుతూనే వుంటుంది అన్న ధోరణిలో వుంది ప్రభుత్వానికి, ఈ రెండు ప్రజాస్వామ్య విభాగాలకు మధ్య సంబంధం. ఈ ఒక్క వారంలో జరిగిన సంఘటనలను మాత్రమే ప్రస్తావించుకుందాము.

వర్థమాన సినీనటి ప్రత్యూష మరణం వెనుక అంతుచిక్కని మిస్టరీ వుందని పత్రికలు కోడై కూశాయి; ఆ కేసును తారు మారు చేయడానికి పోలీసులు, ఆస్పత్రి అధికారులు, ఒక సీనియర్ మంత్రి శతదా ప్రయత్నిస్తున్నారని గగ్గోలు రేగింది. రెండు వారాలుగా ఎన్ని వార్తా కథనాలు వచ్చాయో లెక్కే లేదు. అసెంబ్లీలో ప్రతి పక్షాలు పెద్ద ఎత్తున ఆందోళన చేశాయి. చివరకు కోర్టు న్యాయమూర్తి కూడా పోలీసులు నిందితులతో కుమ్మక్కయ్యారన్న అభిప్రాయం వ్యక్తం చేశారు; చీవాట్లు పెట్టారు.

కుప్పం నియోజకవర్గంలో ఇజ్రాయిల్ కంపెనీ చేపట్టిన ప్రయోగాత్మక వ్యవసాయ పథకం విఫలమైందని, కోట్లాది రూపాయల అవినీతి చోటు చేసుకుందని, రైతులకు ఎందుకూపుపకరించడం లేదని పత్రికలలో విపులంగా వార్తలు వచ్చాయి. అసెంబ్లీలో కాంగ్రెస్ శాసనసభ్యులు సోదాహరణంగా ఈ అవినీతిని ప్రస్తావించారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ నివేదిక వెలుగులోకి తెచ్చిన వాస్తవాలు విపులీకరించారు. 45కోట్ల ప్రభుత్వ డబ్బు వ్యయం చేసి 45లక్షల రూపాయల దిగుబడి కూడా తేలేక పోయినప్పుడు దీన్ని కొనసాగించడంలో అర్థం ఏమిటని ప్రశ్నించారు.

కరెంట్ ఛార్జీల పెంపకం అన్యాయమని, అనవసరమని పత్రికలలో పలువురు నిపుణుల అభిప్రాయాలు ప్రచురితమైనాయి. విద్యుత్ సంస్థ దొంగ లెక్కలు చెప్పి ప్రజలను తప్పుదారి పట్టిస్తూందని సోదాహరణంగా వివరించారు ఆ వార్తలలో. ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ జరిపిన బహిరంగ విచారణలో పలు నిజాలు వెలుగు చూశాయి. అసెంబ్లీలో దీనిపై వాడి వేడి చర్చ జరిగింది. కరెంట్ ఛార్జీల పెంపకం కేవలం ప్రపంచ బ్యాంక్ ఆదేశాలు పాటించడానికి తప్ప ప్రజల కోసం కాదన్న వాదన సహేతుకంగా వినిపించారు.

ఈ మూడు సంఘటనలు రాష్ట్ర ప్రజలందరికీ సంబంధించినవి. వీటిపై ప్రజలకు ఆసక్తి వుంది; చాలా విస్తృత చర్చ జరుగుతున్నది. కాని ప్రభుత్వం మాత్రం వీటి విషయంలో తన తప్పు సవరించుకోవడానికి, ప్రజలకు సమాధానం చెప్పడానికి నిరాకరిస్తున్నది. ప్రత్యూష మరణానికి కారకులైన వారిపై చర్య తీసుకోవడానికో కాదు, విచారణ జరపడానికి సైతం సిద్ధం కాపడం లేదు ముఖ్యమంత్రి. సిబిసిఐడి విభాగం అంటే ప్రభుత్వ నేతల ఇంటికి కాపలా కాసే కుక్క వంటిదన్న అభిప్రాయం సర్వత్రా వుంది. గతంలో వారు చేపట్టిన సవా లక్ష కేసులలో అది నిజమని రుజువైంది కూడా. ఏ కేసునైనా మటుమాయం చేయాలంటే సిబిసిఐడి దర్యాప్తుకు ఆదేశించడం చంద్రబాబుకు అలవాటని రాష్ట్రంలో చిన్న పిల్లవాడిని అడిగినా చెప్తాడు.

జమీన్‌రైతు

ప్రత్యూష కేసు కూడా అట్లానే భూస్థాపితం చేయ చూస్తున్నారు ప్రభుత్వ పెద్దలు. ప్రభుత్వానికి కాని, ముఖ్యమంత్రికి కాని ప్రజాస్వామ్యం మీద ఏ కొంచెం నమ్మకం వున్నా ఈ కేసులో తప్పు చేసిన అధికారులను, మంత్రులను ప్రక్కకు తప్పించి నిజాయితీగా విచారణ జరిపించాలి. కాని పత్రికల గగ్గోలు, ఎమ్మెల్యేల గోల వారిలో చీమ కుట్టినంత కదలిక కూడా తీసుకరాలేక పోయాయి. కుప్పం పథకం సంగతే అంతే; కరెంట్ ఛార్జీల కథా అంతే.

అసెంబ్లీ అంటే ఏ మాత్రం విలువ ఇవ్వని ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎట్లా భాగమౌతుంది? పత్రికా విమర్శలను పట్టించుకోని ముఖ్యమంత్రి ఎన్నికైన ప్రజాప్రతినిధి ఎట్లా అవుతాడు? పైన చెప్పిన మూడు సంఘటనలు కేవలం చిరు తడాహరణలు మాత్రమే. తెలుగుదేశం ప్రభుత్వంలో ఇటువంటివి కోకొల్లలు. ప్రైవేట్ విద్యుత్ ప్రాజెక్ట్‌ల నుంచి, ఎక్సైజ్ కుంభకోణాల నుంచి, నీటిపారుదల ప్రాజెక్ట్ కాంట్రాక్టుల దోపిడీ నుంచి, కత్తుల సమ్మయ్య వంటి సకిలీ పక్షపాతుల దుర్మార్గాల నుంచి, నరసారావు పేట బాంబు పేలుళ్ల నుంచి కొన్ని వందల సంఘటనలు పేర్కొనవచ్చు. ప్రతి సంఘటన పైనా పత్రికలు, శాసనసభ్యుల అలజడి నిరుపయోగమై పోయింది.

ఈ నేపథ్యంలో నుంచి చూస్తే మన రాష్ట్రంలో వున్నది ఎవరి ప్రభుత్వం, అది వున్నది ఎవరి కోసం అన్న ప్రశ్న కల్గడంలో విచిత్రం ఏదీ లేదు. ప్రజలకు జవాబుదారీగా వుండడానికి ఎంత మాత్రం ఇష్టపడని ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం ఎట్లా అవుతుంది? ఇది ఇట్లానే కొనసాగితే ప్రజల భవిష్యత్తు ఎట్లా వుండబోతుంది? ప్రతి ఒక్కరు మనస్సు పెట్టి ఆలోచించవల్సిన పరిస్థితి ఇది. దీన్ని చక్కదిద్దుకోవడానికి ఏదో ఒక మార్గం అన్వేషించకుంటే మనం ప్రజాస్వామ్యంలో నుంచి నియంతృత్వంలోకి జారి పడుతాము.

జమీన్‌రైతు

14.2.1952

పేజీలు: 8 వెల: 0-3-0

రాయలసీమకు నష్టం

వేరుశనగ, పత్తిధరల తగ్గుదల వల్ల రాయలసీమ, పశ్చిమ తాలూకాల వారికి ఆరు కోట్ల రూపాయలు నష్టమట.

రోజుకు లోటా

ముష్టి రాయుల సీమ పర్యటనలోని కట్ట కడపటి మజిలీ అయిన మమ్మనమాల గ్రామంలో ఇంటికి రోజుకు అర్ధ పంచపాత్రెడు 4బిందెలు మంచినీరు లభించటమే దుస్తరమట.

సరిహద్దు గాంధీ

సరిహద్దు గాంధీ అని ఆ సేతు హిమాచలం పేరుపొందిన ఖాన్ అబ్దుల్ గఫూర్‌ఖాన్‌ను పాకిస్తాన్ చెరసాల నుండి విముక్తి చేయించాలని ఐక్య రాజ్య సమితి కార్యదర్శిని ఇండియన్ పార్లమెంటు సోషలిస్టు సభ్యులు అర్థించారు.

పింఛీలో పెన్సిలిన్

పూనా వద్ద పింఛీలో దాదాపు 2కోట్ల వ్యయంతో, ప్రపంచ ఆరోగ్య సంస్థ సాంకేతిక సహాయంతో, భారత ప్రభుత్వం ఒక పెన్సిలిన్ ఫ్యాక్టరీ నిర్మిస్తున్నది. నిర్మాణం మూడేళ్లు పట్టుతుందట.

గర్భజోస్యం

గర్భవతియైన స్త్రీకి పుట్టబోయే బిడ్డ మగ బిడ్డా? ఆడబిడ్డా? అనే విషయమై నూటికి 99 సందర్భాలలో సరైన జోస్యం చెప్పటం ఇప్పుడు శాస్త్రోక్తంగా సాధ్యమని అమెరికన్ శాస్త్రజ్ఞులు కనిపెట్టారు.

ఒకేసారి ముగ్గురు ఆత్మహత్య

నెల్లూరు తాలూకా వరిగొండ వాస్తవ్యుడు కంసాలి, కందుకూరు నారా యణ బత్తుడు, అతని భార్య

50 పైసలకే ఏడాది చందా

కనక రత్నమ్మ, అతని కుమార్తె లక్ష్మీకాంతం (5 సంవత్సరాల వయస్సు) ముగ్గురూ 4తేది రాత్రి విషం బుచ్చుకొని ఆత్మహత్య చేసుకొన్నారు. ఈ హత్యకు కారణమేమిటో తెలియడం లేదు. కాని తమ్ముడు ఆస్తి పంపకం చేయమని అడిగాడని, దాని మీదట నారాయణ బత్తుడు ఆత్మ హత్యకు పాల్పడ్డాడని అంటారు. ముందు బిడ్డకు తర్వాత భార్యకు విషం

కొరవ 10వ పేజీలో

జనవాణి

పేరు రాముడిది - పాలన రావణులది!

తాము అధికారంలోకి వస్తే రామరాజ్యం స్థాపిస్తామని బిజెపి నాయకులు ప్రకటించారు. కాని అధికారంలోకి వచ్చాక రావణరాజ్యాన్ని తలపింపజేస్తున్నారు. బడ్జెట్‌లో గ్యాస్, చక్కెర, కిరోసిన్, రైలు ఛార్జీలు పెంచేశారు. ఈ భారమంతా సామాన్య, మధ్యతరగతి ప్రజలే మోయాలి. తమ పాత మిత్రులు విహెచ్‌పి, ఆర్ఎస్ఎస్ చేత అయోధ్య సమస్యపై తరచూ గొడవ చేయిస్తుండడం వల్ల గుజరాత్‌లో జరిగిన మారణకాండలో 500 మందికిపైగా మరణించారు. వేలాది కుటుంబాల వారు నిరాశ్రయులయ్యారు. వాజ్‌పేయి అధికారంలోకి వచ్చాక ప్రజల సంక్షేమం కోసం ఏ పనిచేయక పోయినా, ప్రజలు తమ మానాన తాము బతకకుండా చేయడం ఘోరం. అసమర్థ ప్రధానిగా వాజ్‌పాయి పదవిని అంటిపెట్టుకొని వుండే బదులు తప్పుకోవడం మేలు.

కుల్లూరు సాధుకృష్ణప్రసాద్

ప్రత్యూషకేసులో న్యాయం జరగదు!

వర్థమాన నటి ప్రత్యూష అనుమానాస్పద మృతికి సంబంధించిన కేసును దర్యాప్తు చేయమని సిబిఐకి అప్పగించినా ఈ కేసు వ్యవహారంలో న్యాయం జరగదనే చెప్పాలి. ఈ కేసు విషయమై శాసనసభలో చర్చ జరిగినప్పుడు రాష్ట్ర హోంమంత్రి దేవేంద్రగౌడ ప్రత్యూష ఆత్మహత్య చేసుకొందని చెప్పారు. ముందు ప్రత్యూషను హత్య చేశారని చెప్పిన హైదరాబాద్ పోలీస్ కమిషనర్ ఆ తర్వాత దీన్ని ఆత్మహత్య అన్నారు. శవపరీక్ష చేసి ఆమెపై అత్యాచారం జరిగిందని నిర్ధారించిన డాక్టర్ మునుస్వామి నివేదికను, రాష్ట్ర ఫోరెన్సిక్ ల్యాబ్ ఖండించింది. మునుస్వామి నివేదిక పరైందా కాదా అని తేల్చడానికి ప్రభుత్వం వేసిన కమిటీకి చట్టబద్ధత లేకపోవడం వల్ల ఇద్దరు నిపుణులు ఈ కమిటీలో మొదట వుండమన్నారు. వుంటానని ఒప్పుకొన్న మరో డాక్టర్ - డాక్టర్ మునుస్వామికి బద్ధ విరోధి. కేసుకు సంబంధించిన ప్రధాన ఆధారాలైన ప్రత్యూష వేసుకొన్న బట్టలను ఆమెకు వైద్యం చేసిన కేర్ ఆస్పత్రి మాయం చేసింది. ఈ కేసులో కావాల్సిన వేలి ముద్రల వంటి ఆధారాలను సేకరించక ముఖ్యంగా శవాన్ని దహనం చేసేశారు.

తొరవ 10వ పేజీలో

నెల్లూరులో ప్రప్రథమంగా కంప్యూటరైజ్డ్ (సాఫ్ట్‌వేర్)
సెల్‌ఫోన్ సర్వీసింగ్ సెంటర్

అన్ని కంపెనీల సెల్‌ఫోన్స్, డిజిటల్ డైరీస్ మరియు క్యాలికులేటర్స్ రిపేరు చేయబడును.

మోడరన్ వాచ్ & ఎలక్ట్రానిక్స్
గాంధీబొమ్మ సెంటర్, ట్రంకురోడ్డు, నెల్లూరు, ఫోన్: 325097

చెట్లుపెంచండి-పన్నుకట్టండి

ప్రకృతి ప్రసాదించిన వనరుల పేరిట కూడా పన్నులు వేసి వసూలు చేసే స్థాయికి ప్రభుత్వం దిగజారి పోయింది. మునిసిపాలిటీల్లో వనరులు పెంచుకొనే చర్యల్లో భాగంగా ఇక నుంచి ఇంటి ప్లానుకు అనుమతి కోరుతూ దాఖలు చేసే ప్లానుతోపాటు చెట్ల పన్ను ప్రజలు

సర్కార్ వారి తుగ్లక్ ఉత్తర్వు

విధిగా చెల్లించాలి. ప్రజలు చెల్లించే ఈ అదనపు పన్నుతో మునిసిపాలిటీ చెట్లను నాటడం, ట్రీ గార్డులు ఏర్పాటు చేసి దీనిలో కొంత మొత్తం తన ఖజానాలో వేసుకోవడం జరుగుతుంది. ఈ మేరకు హైద్రాబాద్‌లోని డైరక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ నుంచి మునిసిపాలిటీకి ఉత్తర్వులు కూడా వచ్చాయి. ఒక అంతస్తు ఇల్లు నిర్మించేవారు ట్రీగార్డు ఛార్జీ పేరిట 400, రెండంతస్తుల వారు 800, మూడు, నాలుగు అంతస్తులకు 1200, 1600 రూపాయల లెక్కన ప్లానుతో పాటు కట్టాలి. అపార్ట్‌మెంట్స్, వాణిజ్య సముదాయాలు కట్టేవాళ్లు ఐరవై ట్రీగార్డుల ఛార్జి పేరిట 8వేలు ప్లానుతో పాటు సమర్పించుకోవాలి.

ఇప్పటికే పచ్చదనం - పరిశుభ్రం కార్యక్రమంలో భాగంగా నెల్లూరు టౌన్‌లో లక్షన్నరకుపైగా మొక్కలు నాటారు. వీటి ఆలనా - పాలన పేరిట లక్షలాది రూపాయలు వెచ్చించారు. అదృష్టం బాగుండి పెరిగిన చెట్లను ట్రాన్స్‌కో వారు తమ తీగలకు అడ్డు తగులు తున్నాయని ఇటీవల తెగనరికారు. చెట్ల పేరిట కూడా పన్ను వేయను ప్రయత్నిస్తున్న ప్రభుత్వం చెత్తపై పన్ను వేయదన్న గ్యారంటీ ఏమిటి? ఎన్ని పన్నులని ప్రజలు కట్టగలరు.

"కస్తూరి" నిధులకు చెదలు

ప్రభుత్వ నిర్వహణలోని కస్తూరిబా కళాక్షేత్రం బాడుగ పేరుతో వసూలు చేస్తున్న నిధులు ప్రక్కత్రోవకు మళ్లించినట్లు తెలిసింది. కళాక్షేత్రం కట్టినప్పటి నుండి ఇప్పటి వరకు లక్షలాది రూపాయలు కళాక్షేత్రం పద్దులో వుండాల్సింది ప్రస్తుతం నయా పైసా కూడా లేదు.

నెల్లూరుసంగతులు

కస్తూరిబా కళా క్షేత్రాన్ని ఏదైనా కార్యక్రమానికి బుక్ చేయాలంటే ఒక రోజుకు బాడుగగా 6వేల రూపాయలు చెల్లించాలి. కరెంట్ ఛార్జీలకు అడ్వాన్స్‌గా 2,500, మెయింటినెన్స్‌కు మరో మూడు వందల రూపాయలు కట్టాలి. ఈ లెక్కన కస్తూరిబా కళాక్షేత్రం రోజువారీ బాడుగ 8,800 రూపాయలు. కళాక్షేత్రం నిర్వహణ బాధ్యతలు ప్రస్తుతం జిల్లా రెవిన్యూ అధికారి చూస్తున్నారు. హెచ్.కె.బాబు కలెక్టర్‌గా వున్నప్పుడు కట్టించిన ఈ కళాక్షేత్రానికి భారీ బాడుగ వసూలు చేస్తున్నా అదనపు సౌకర్యాలేవీ కల్పించలేదు. కళాక్షేత్రంలో చాలా ఫ్యాన్లు పనిచేయడం లేదు. కుర్చీలు విరిగి పోయివున్నాయి. వర్షాకాలంలో హాలు కూడా ఉరుస్తుంది. వస్తున్న బాడుగతో దీని అభివృద్ధి విషయాన్ని అధికారులు పట్టించుకోక ఈ మొత్తాన్ని రకరకాలుగా దుర్వినియోగం చేస్తున్నారు. లక్షల రూపాయలు కస్తూరిబా కళాక్షేత్రం పద్దులో ఉండాల్సింది ప్రస్తుతం పైసా లేకుండా దేనికి ఖర్చు పెట్టారో అర్థం కావడం లేదు. ఈ నిధులకు రక్షణ కల్పించాల్సిన జిల్లా ఉన్నతాధికారులు అడిగేవాళ్లు లేకపోవడంతో ఇష్టం వచ్చినట్లు దుర్వినియోగం చేశారు. ఇప్పటికే జిల్లాలో వివిధ ప్రభుత్వ పథకాల పేరుతో దుర్వినియోగం

తొరవ 11వ పేజీలో



నెల్లూరులో పెంచిన ఇళ్లపన్నులను వ్యతిరేకిస్తూ అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న వీధిసభల్లో ప్రసంగిస్తున్న తోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, చిత్రంలో సిపిఎం నాయకులు జనార్దన్, పున్నం బసవయ్య, బాషా, వైస్ ఛేర్మన్ సందాని బాషా, కౌన్సిలర్లు విజయలక్ష్మి, అరుణ వున్నారు.

ఈ గబ్బునీళ్లే జబ్బులు తెచ్చింది!

దుర్గంధంగా ఉండే మురుగు కాలువలను సైతం ఆడుతూ పాడుతూ శుభ్రం చేసే శానిటరీ సిబ్బంది, నెల్లూరు ప్రజలు తాగే మంచినీటి రిజర్వాయర్లను శుభ్రం చేస్తూ వాంతులు చేసుకొనే పరిస్థితి వచ్చిందంటే, ఇంత కాలం మనం ఎలాంటి నీళ్లు తాగామో అర్థం చేసుకుంటే మనం వాంతులు చేసుకొనే దుస్థితి దాపురించింది. కాంట్రాక్టుల్లో కమీషన్ల పని తప్ప మరో ధ్యాసలేని పాలకుల పాపాన్ని ప్రజలు భరించాల్సి వస్తోంది. నెల్లూరు మునిసిపాలిటీ పరిధిలో ప్రజలు త్రాగేందుకు మంచినీరు సరఫరా చేసే ట్యాంకుల్లో ఇసుక, చెత్తా చెదారం, జంతు కళేబరాల అవశేషాలు పేరుకపోయి మురికి కూపాల మాదిరి తయారయ్యాయి. గత ఏడేళ్లుగా ఈ మురికి ముదనష్టపు నీళ్లను తాగుతూ ప్రజలు కొత్త కొత్త జబ్బులు తెచ్చుకొంటున్నారు. వేల రూపాయలు వైద్యం కోసం ఖర్చు పెడుతూ పట్టణంలోని డాక్టర్లను లక్షాధికారులను చేస్తున్నారు. నెల్లూరు టౌన్‌లో 17మంచి నీటిట్యాంకులున్నాయి. వీటిలో మునిసిపల్ ఆఫీసు, హరనాథపురం, పప్పులవీధి, రంగనాయకులపేట, బట్వాడిపాళెం, గాంధీనగర్, పొదలకూరురోడ్డు, మూలపేట, జకీర్ హుస్సేన్ నగర్ ప్రాంతాల్లోని ట్యాంకుల్లో చెత్త చెదారం పేరుకపోయి వుంది. ప్రతినెలా ట్యాంకులు బ్లీచింగ్ చల్లి శుభ్రంగా కడిగి ట్యాంకు కింద భాగంలో ఏర్పాటు చేసివుండే స్కవర్ల ద్వారా మురికినీటిని పదలివేయాలి. ఆ తర్వాత స్కవర్లను గట్టిగా బిగించి మళ్లీ నీళ్లను నింపాలి. వాటర్ వర్క్స్ సిబ్బంది.

వీళ్లు పాలకులా? పాపాలభైరవులా??

హెల్త్ ఇన్స్‌పెక్టర్లు ఈ విషయాలేవీ పట్టించుకోవడం లేదు. గత ఏడేళ్లుగా ట్యాంకుల్లో వేస్తున్న బ్లీచింగ్ అక్కడే పేరుకపోయి వుంది. వాటర్ ట్యాంకుల్లో గబ్బిలాలు కాపురముంటున్నాయి. వీటిని తినేందుకు వస్తున్న గండు పిల్లులు ప్రమాదవశాత్తు నీళ్లలో మునిగి చనిపోయి కుళ్లి నీళ్లలో కలసిపోయిన సందర్భాలు కోకొల్లలుగా వున్నాయి. చాలా సార్లు మునిసిపల్ కొళాయిల్లో పక్షుల ఈకలు, మలిన పదార్థాలు వస్తున్నాయంటే ట్యాంకుల్లో శుభ్రత ఏ మాత్రముందో అర్థం చేసుకోవచ్చు. 7తేది జరిగిన మునిసిపల్ సమావేశంలో తెలుగుదేశం కౌన్సిలర్ ధారా జయరాజ్ ట్యాంకుల్లో అపరిశుభ్రత విషయమై ప్రస్తావించి ధర్నాకు దిగారు. దీనికి స్పందించి మునిసిపల్ కమిషనర్ మునిసిపల్ ఆఫీసులో వాటర్ వర్క్స్‌లోని ఒక ట్యాంకును 40 మంది సిబ్బంది చేత క్లీన్ చేయించను రెండు రోజులు పట్టింది. 30 ట్రాక్టర్ల చెత్తను ఈ మంచి నీటి ట్యాంకు నుంచి వెలికి తీశారట. దుర్గంధం వెదజల్లుతున్న ఈ ముదనష్టాన్ని తీయను డ్రైవర్లను శుభ్రపరిచే మునిసిపల్ శానిటరీ సిబ్బంది సైతం వుక్కిరి బిక్కిరయ్యారు. 44 మంది మునిసిపల్ కౌన్సిలర్లు, ఛేర్మన్‌గారిని ప్రజలు గెలిపించినందుకు వారు చేసిన సేవలు అందరికీ తెలుసు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని మంచి నీటి ట్యాంకులు క్లీన్ చేయించి ఇకనైనా పుణ్యం కట్టుకొంటే అదే పది వేలు.

బ్రిడ్జి నిర్మాణమూలంగా ట్రాఫిక్‌లో గందగోళం!

నెల్లూరు ఆత్మకూరు బస్టాండు వద్ద కడుతున్న ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనుల మూలంగా ట్రాఫిక్‌లో చేసిన మార్పుల వల్ల పట్టణంతోపాటు, జాతీయ రహదారిపై తరచూ ట్రాఫిక్ స్తంభించిపోతూంది. ప్రతినిత్యం ఉదయం రెండు గంటలు సాయంత్రం మరో రెండు గంటలు నిల్చిపోతున్న ట్రాఫిక్ మూలంగా గ్రామీణ ప్రాంతాల నుంచి నెల్లూరుకు ప్రజలు సకాలంలో చేరలేక ఇబ్బందులు పడుతున్నారు. అనుకున్న సమయానికి వివిధ సరకులను గమ్యస్థానం చేర్చలేక లారీల డ్రైవర్లు సైతం తిప్పలు పడుతున్నారు. ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టక మునుపు ఆత్మకూరు బస్టాండ్ మీదుగా సాగే బైపాసురోడ్డు నుంచి విజయవాడ - చెన్నైల నుంచి వచ్చే వాహనాలు రాకపోకలు సాగించేవి. బ్రిడ్జి నిర్మాణం చేపట్టాక కేవలం విజయవాడ వైపు నుంచి వచ్చే వాహనాలు

తొరవ 11వ పే...





ప్రజాభ్యుదయ పథంలో అలుపెరుగని బాటసారి, రాజకీయ సమరాంగణాన అపజయ మెరుగని వీరనారి, జనసమస్యా పరిష్కారంలో విశ్రాంతి కోరని శ్రమజీవి

శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మి గారు

(వెంకటగిరి శాసనసభ్యురాలు)

జాతీయస్థాయిలో తన సేవలకు గుర్తింపు పొంది మహిళా దినోత్సవం నాడు 2002 సంవత్సరానికి **ఇందిరాగాంధీ ప్రియదర్శిని పురస్కారం** స్వీకరించిన సందర్భంగా

మా హృదయపూర్వక శుభాకాంక్షలు.



శ్రీమతి పందిళ్లపల్లి అరుణమ్మ

నెల్లూరు జిల్లా మహిళాకాంగ్రెస్ అధ్యక్షురాలు

ఇల్లు అమ్మబడును

నెల్లూరు టౌన్, పాగతోట, కస్తూరి దేవి నగర్, డోర్ నం 16-II-137 కలిగిన పాత మిద్దెఇల్లు (డాక్టర్ అనిల్‌కుమార్ రెడ్డి హాస్పిటల్ వద్ద) 40 అంకణముల స్థలంలో 20 అంకణముల కట్టుబడిగల ఇల్లు అమ్మకమునకు వున్నది. వివరాలకు

వి. విశ్వనాధం లేదా ప్రక్కన ఇంటిలో

ఎన్. సీతారామయ్యను సంప్రదించగలరు

18.3.2002 తేది తర్వాత మద్రాస్, ఫోన్: 044 - 4711618

ఎల్లసిరి - ఐ.పి.ఎస్.

జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి దెబ్బకు గూడూరు, సైదాపురం, మనుబోలు, రాపూరు పోలీసులు హడలిపోతున్నారు. ఏ కేసులోనైనా నిందితులను పోలీసులు

పోలీసులంటే ఇంత సలీసా?

అదుపులోకి తీసుకున్న వెంటనే ఆ స్టేషన్లకు ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి వచ్చేస్తున్నారు. వెంటనే వదలి పెట్టక పోతే అంతు చూస్తానని బెదరించడంతో పాటు, బూతు పంచాంగం విప్పుతున్నారని స్టేషన్లలోని ఎస్ఐలు, సిబ్బంది లబోదిబో మంటున్నారు. గట్టిగా మాట్లాడను ప్రయత్నించిన ఎస్ఐలను బదలీలు చేయిస్తానని హెచ్చరిస్తున్నారట. పోలీసులనైతే స్టేషన్లలోనే ఒరే... తురే అనడాన్ని జీర్ణించుకోలేక పోతున్నారు. కేసుల్లో ఇరుక్కొన్న వారి వద్ద పెద్ద మొత్తాలు తీసుకొని ఎల్లసిరి పోలీసు స్టేషన్ల వద్దకు మధ్యస్థాల కోసం వస్తున్నట్లు తెలిసింది. గతవారం ఎల్లసిరి నెల్లూరు నుంచి చెన్నూరు వెళ్తుండగా మనుబోలు వద్ద 'నాకాబంద్' కార్యక్రమంలో భాగంగా పోలీసులు ఈయన కారు తనిఖీ చేయగా వారిని బండబూతులు తిట్టారట. ఈ ఐదు స్టేషన్లలో గట్టి ఎస్ఐలెవరూ లేనట్లున్నారు. లేకుంటే ఎల్లసిరి చేత నానా మాటలనిపించుకొని డ్యూటీలు చేస్తారా?

కొమ్మికి సి.ఎం. షాక్

ఆత్మకూరు గ్రామీణ విద్యుత్ సహకార సంఘం (రీకో)లో జరిగిన అవినీతి వ్యవహారాల విషయమై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడిని మందలించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. మంగళవారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రిని కొమ్మి లక్ష్మయ్యనాయుడు కలసినప్పుడు కొమ్మి తమ్ముడు సిద్ధయ్యనాయుడు చేసే అవినీతిపై వివరాలు అడిగారట. రీకో, రొయ్యల గుంటల వ్యవహారంలో తన ప్రమేయమేమీ లేదని చెప్పబోయిన కొమ్మిని ఇక మాట్లాడవద్దని సిఎం మందలించారట. ఈ వ్యవహారాలకు సంబంధించిన ఫైళ్లు మొత్తం తన వద్ద వున్నాయని, ఇంత అవినీతికి పాల్పడితే

కొరవ 8వ పేజీలో

ఎస్పీ 'కవితా' హృదయం!

జిల్లా ఎస్పీ శ్రీనివాసరెడ్డి నిజాయితీగా తన బాధ్యతలు నిర్వహిస్తారని పేరుంది. ఐపిఎస్ అధికారిగా క్షణం తీరిక లేకపోయినా తనలో దాగున్న కవితా హృదయాన్ని ఆయన అప్పుడప్పుడు ఆవిష్కరిస్తుంటారు. పోలీసు

జిల్లావార్తలు

సాంస్కృతిక కార్యక్రమాల్లో గొంతు విప్పి కమ్మగా పాడి తనలో మంచి గాయకుడు దాగున్నాడని నిరూపించారు. ఈ మధ్య ఆయన పోలీసు శాఖలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక దళం తీర ప్రాంతంలోని మత్స్యకారుల్లో పాతుకపోయిన దురాచారాలను రూపు మాపేందుకు కృషి చేస్తుంది. ఈ స్ఫూర్తితోనే విధి

కొరవ 8వ పేజీలో

ఎవరీ కంకర అవినీతి కింకరులు

గూడూరు రైల్వే లైను పరిధిలో రైలు పట్టాల కింద స్లీపర్లు భూమిలోకి క్రుంగి పోకుండా వాడే కంకర వ్యవహారంలో పెద్ద ఎత్తున అవినీతి చోటు చేసుకుంది. కోట్లాది రూపాయల విలువ చేసే ఈ కంకర కాంట్రాక్ట్ వ్యవహారంలో రైల్వే శాఖాధికారులు, కాంట్రాక్టర్లతో కుమ్మక్కై పోయారు. నాసిరకం కంకర స్లీపర్ల క్రింద వేసేందుకు గూడూరులో సిద్ధం చేసేసి వున్నారు. స్లీపర్ల కిందకు గుర్తింపు పొందిన క్వారీల నుంచి హార్డ్ బ్రోకన్ గ్రానైట్ మెటల్ తెచ్చివాడాలి. కాంట్రాక్టర్లు సికింద్రాబాద్‌లోని రైల్వే లాబొరేటరీకి ఇటువంటి కంకరనే పంపి అనుమతి పొందిన తర్వాత నాసిరకం కంకర వాడుతున్నారు. స్లీపర్లు కింద వాడాల్సిన కంకర 32 నుంచి 50 మిల్లీమీటర్ల పరిమాణంలో వుండాలి. అయితే ప్రస్తుతం గూడూరులో స్టాక్ చేసిన కంకర పది నుంచి 20 మిల్లీమీటర్ల పరిమాణంలో వుంది. కంకరను క్వారీ నుంచి టిప్పర్‌లో లైను పడ్డకు తరలించి స్టాకు చేయాలి. అయితే స్టాకు చేసేటప్పుడు గుట్ట చుట్టూ భూమిని ఒక అడుగు క్రెంచ్ తీస్తు

గూడూరు రైల్వేలో భారీ కుంభకోణం

న్నారు. కంకరను ఆ క్రెంచ్ నుంచే కొలత తీస్తుండడం వల్ల సగటున మూడు యూనిట్లు ఎక్కువ కొలత వస్తుంది. ప్రస్తుతం ఇక్కడవున్న కంకరలో ఎక్కువ భాగం శుద్ధరాయి కలసి వుంది. ఈ కంకరను స్లీపర్లక్రింద వేసిన కొద్ది రోజులకే రైళ్ల రాకపోకల వత్తిడికి గుర్రై భూమిలో కూరుక పోవడం ఖాయం. దీని వల్ల పట్టాలపై వత్తిడి పెరిగి, ఆ వత్తిడి భరించే శక్తి స్లీపర్లలో లేక పోవడం వల్ల పట్టాలు విరిగి పోతున్నాయి. పట్టాలు విరగడం వల్ల రైలు ప్రమాదాలు జరుగుతున్నాయి. గతంలో గూడూరు ప్రాంతంలో జరిగిన రైలు ప్రమాదాలకు స్లీపర్ల క్రింద వాడిన నాసిరకం కంకరేనని దర్యాప్తు బృందాలు సైతం తేల్చాయి. అయితే ప్రస్తుతం అదే రీతినపనులు జరుగుతున్నాయి. క్వాలిటీ కంట్రోల్ విభాగం, స్థానికంగా వుండే తనిఖీ విభాగం ఇంజనీర్లు కాంట్రాక్టర్లతో కుమ్మక్కవ్వడం దారుణం. రైల్వే శాఖ వున్నతాధికారులు ఈ వ్యవహారమై తక్షణం దర్యాప్తు చేయాల్సి వుంది.

Gomathy School

Recognised by the Government of Andhra Pradesh - VI to X

Inviting Prospective Students for the Year 2002-2003

PLAY CLASS TO X

With Residential Facility

Schooling your child will cherish forever



The four pillars we stand upon

In Kindergarten

A strong foundation for proper education

In Elementary Level



Loosening the shackles of streamline education and letting loose the joy of learning

In Middle School Level

Moulding the creativity, shaping of the intellect and blending in of values to stride towards the right direction

In High School

Guidance to grasp, grow and go ahead to get into focus to fulfil great goals

- Extension of CBSE syllabus from VI upwards
- Starting of class XI with CBSE syllabus
- Coaching for All India Entrance tests from Class VIII onwards

Entrance Test every Thursday and Sunday Between 10-00 a.m. and 1-00 p.m.





For details contact

Gomathy School, Gomathy Nagar, Nellore. Ph: 319 748 or 319 749

Visit us at : www.gomathyschool.com or write to gomathyschool@vsnl.net

AFFORDABLE TO ALL - NO DONATION

నెల్లూరు వార్తలు క్షణాల్లో

పట్టాలు తప్పిన కోరమండల్ ఎక్స్‌ప్రెస్

హౌరా నుంచి చెన్నై వెళ్తుండిన కోరమండల్ ఎక్స్‌ప్రెస్ (నెం.2841) శుక్రవారం మధ్యాహ్నం 2గంటల 10నిమిషాల ప్రాంతంలో పడుగుపాడు - కొడవలూరు స్టేషన్ల మధ్య కోవూరు బైపాసు రోడ్డు సెంటర్‌లో పట్టాలు తప్పింది. 24బోగీలున్న ఈ రైలులో 13బోగీలు పట్టాలు తప్పాయి. మూడు బోగీలు బాగా దెబ్బతినగా, ఒక బోగీ ప్రక్క ట్రాక్ మీద వచ్చి పడింది. అయితే అదృష్టవశాత్తు 15 మంది మాత్రమే స్వల్పంగా గాయపడడం విశేషం. 250 మీటర్ల మేర విద్యుత్ ట్రాక్ చెల్లా చెదురయ్యింది. కొద్ది దూరం రైల్వే పట్టాలు దెబ్బతిన్నాయి. స్లీపర్లు నుజ్జునుజ్జయ్యాయి. ప్రమాదవార్త తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ అనంతరాము, ఎస్పీ శ్రీనివాసరెడ్డి సంఘటనా స్థలికి చేరుకొన్నారు. రైలులోని ప్రయాణికులను ఆర్టీసీ బస్సుల ద్వారా నెల్లూరు రైల్వే స్టేషన్‌కు చేర్చి ప్రత్యేక రైలులో చెన్నై పంపారు. పడిపోయిన బోగీలను తొలగించేందుకు భారీ క్రేన్ రావాల్సి వుండడం వల్ల శనివారం సాయంత్రం వరకు ప్రమాదం జరిగిన ట్రాక్ మీద రైళ్లు నడవడం కష్టం. ప్రమాదం జరిగిన తీరు చూస్తే వళ్లు గగుర్పాటు కలుగుతోంది. కాని ఈ ప్రమాదంలో రైలులోని ప్రయాణికులు పెద్దగా గాయపడకపోవడం భగవంతుడి లీలే. సాంకేతిక కారణాల వల్ల ఈ ప్రమాదం జరిగిందని ఎస్పీ శ్రీనివాసరెడ్డి చెప్పారు. ఈ ప్రమాదం వల్ల ఎక్కడి రైళ్లు అక్కడ ఆగాయి. పునరుద్ధరణకు ఆలస్యం కావచ్చు.

మూడురోజుల పాటు రొట్టెల పండగ

నెల్లూరులోని బారాషహీద్ దర్గా మైదానంలో జరిగే రొట్టెల పండగ ఈసారి కూడ మూడురోజులపాటు జరగనుంది. మొహరం పండుగ మరుసటి రోజు 26తేది గంథ మహోత్సవం, 27తేది రొట్టెల పండగ, 28తేది ఫాతెహా కార్యక్రమాలు నిర్వహిస్తారు. రొట్టెల పండగ, రంగడి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని పాదలకూరు రోడ్డు మీదుగా మళ్లించి వున్న ట్రాఫిక్‌ను మళ్లీ పాతదారి బైపాసు రోడ్డు మీదుగానే నడపాలని ఎస్పీ శ్రీనివాసరెడ్డి నిర్ణయించారు. నెల్లూరులోని ప్రధాన మతపరమైన ఉత్సవాలను పురస్కరించుకొని ఆత్మకూరు బస్టాండ్ వద్ద నిర్మిస్తున్న ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులను తాత్కాలికంగా ఆపనున్నారు. రొట్టెల పండగను పురస్కరించుకొని వక్ఫ్ బోర్డు అధికారులు హైదరాబాద్ నుంచి రావడం హుండీలు పెట్టి దోచుకోవడం మినహా దర్గా వద్ద కనీస వసతుల కల్పనకు కృషి చేయడం లేదు. లక్షలాది మంది భక్తులు వచ్చే బారాషహీద్ దర్గా వద్ద వసతుల కల్పనకు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాల్సి వుంది.

అనిల్ ఆస్పత్రిలో ఇన్సులిన్ శిబిరం

పొగతోటలోని ప్రముఖ మధుమేహ వ్యాధి నిపుణులు డాక్టర్ అనిల్‌కుమార్‌రెడ్డి డయాబిటిస్ సెంటర్‌లో 24తేది ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా 500 మందికి ఉచితంగా ఇన్సులిన్ ఇస్తామని, మధుమేహ వ్యాధిగ్రస్తులు ముందుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని డాక్టర్ అనిల్, డాక్టర్ రజితలు కోరుతున్నారు.

అసెంబ్లీలో పన్నులు తగ్గించమన్న వివేకా!

మునిసిపాలిటీల్లో విపరీతంగా పెంచేసిన ఇళ్ల పన్నులు తగ్గించాలని శుక్రవారం శాసనసభలో నెల్లూరు ఎమ్మెల్యే వివేకానందరెడ్డి డిమాండ్ చేశారు. మునిసిపాలిటీలు ఆదాయ వనరులు పెంచుకొనేందుకు సవాలక్ష మార్గాలున్నా పన్నుల పెంపకం పట్ల మొగ్గుచూపడం సమంజసం కాదన్నారు. మునిసిపాలిటీలో ఆదాయ వనరులు పెంచుకొనేందుకు అవకాశమున్న అన్ని అవకాశాల గూర్చి శాసనసభలో వివేక సమగ్రంగా వివరించారు.

ఎస్పీ ముందు జాగ్రత్త

అయోధ్యలో శిలాపూజల నేపథ్యంలో ఎస్పీ శ్రీనివాసరెడ్డి పట్టణంలో పలు ముందు జాగ్రత్త చర్యలు తీసుకొన్నారు. గురువారం సాయంత్రం పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో హిందూ, ముస్లిం పెద్దలతో ఎస్పీ సమావేశమయ్యారు. రాత్రంతా ప్రత్యేక పోలీసు గస్తీ ఏర్పాటు చేశారు. టౌన్‌లోని అన్ని ముఖ్య దేవాలయాలు, మసీదుల వద్ద సాయుధ గస్తీ పెట్టారు. శుక్రవారం పట్టణంలో బ్రాందీ షాపులు సైతం ఎస్పీ మూయించారు. ఈ వార్త వ్రాస్తున్న సమయానికి జిల్లా వ్యాప్తంగా ఎటువంటి చిన్నపాటి సంఘటనలు కూడా నమోదు కాలేదని పోలీసు వర్గాలు చెప్పాయి.

మోపూరు పెంచలయ్య మరణం

రాజీయాడ్స్ అధినేత మోపూరు పెంచలయ్య సోదరుడు, దక్షిణ మధ్య రైల్వే విభాగం విజయవాడలో సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్‌గా పనిచేసి రిటైర్డ్ అయిన మోపూరు పెంచలయ్య (62) 7తేది నెల్లూరులో మరణించారు. రైల్వే శాఖలో చిన్న వుద్యోగిగా చేరిన ఆయన అంచెలంచెలుగా పై స్థాయికి ఎదిగారు. ఆయన భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలున్నారు.

పెంచలయ్య సంతాపసభ మూలపేటలోని సరస్వతి సమాజంలో 10తేది జరిగింది. సమాజం అధ్యక్షుడు తిరుమలశెట్టి అంజనేయులతోపాటు పలువురు సభ్యులు పెంచలయ్య గుణగణాలను ప్రస్తుతించారు.

ఆత్మీయుడ్ని కోల్పోయిన పెంచలయ్య కుటుంబ సభ్యులకు సానుభూతి.

నెల్లూరు బజారు

బుడ్డలు	రూ. 4,200
1010 పుట్టి	రూ. 4,200
టి. 145	రూ. 4,250
1001	రూ. 4,200
జిలకర మషూరి	
కొత్తవి	రూ. 6,600
పాతవి	రూ. 9,500
బంగారు సవర (8 గ్రా.లు)	రూ. 6,600
వెండి 10 గ్రా.	రూ. 83

రాజదర్బార్

2వ పేజీలో కొరవ

భీష్మనారాయణ్ సింగ్, సత్యనారాయణరెడ్డి; కేంద్ర మాజీ మంత్రులు - వసంత్‌సాథే, సుభోద్‌కాంత్ సహాయ్; ప్రసిద్ధ పాత్రికేయులు, పలువురు పార్లమెంట్ సభ్యులు; సీనియర్ ఐఎఎస్ అధికార్లు పాల్గొన్నారు ఈ సభలో. మహిళా సమస్యలపై ఆలోచనా స్ఫోరక చర్చ జరిగింది. అమెరికా నుంచి వచ్చిన ఒక మహిళా పాత్రికేయురాలు చేసిన ప్రసంగం వినేవారి మెదడులో ప్రకంపనలు పుట్టించిందంటే నమ్మండి. అనర్గళంగా, ఆవేశపూరితంగా భారతీయ మహిళా సమస్యల తీరు తెన్నులను ఏకరువు పెట్టారామె.

ఇటువంటి అవార్డులు, రివార్డులు సంబంధిత వ్యక్తులో ఆత్మవిశ్వాసాన్ని పాదుకొల్పుతాయి. తాము చేస్తున్న పనిలో మరింత చిత్తశుద్ధి, మరింత పట్టుదల చూపడానికి ప్రోత్సాహం అందిస్తాయి. ఈ అవార్డు స్థాయి ఎంత అనే మీమాంస కంటే ఎక్కడో వెంకటగిరిలో, పెద్దగా ప్రచారార్భాటం లేకుండా తన పని తాను చేసుకపోయే తనను ఢిల్లీ మేధావులు గుర్తించి, గౌరవించడం రాజ్యలక్ష్మమ్మ గారిలో నూతన ఉత్సాహం నింపుతుందనడంలో సందేహం లేదు. ఆమెకు మా అభినందనలు.

17.3.2002 తేది ఆదివారం మధ్యాహ్నం 1.00 గంటకు

మా నూతన భవనంలో

దీప్తి నర్సింగ్ హోమ్

మధుర స్వీట్స్ ఎదురు వీధి, బృందావనం, నెల్లూరు

ప్రారంభంపబడుచున్నది.



ఆపరేషన్ థియేటర్ మరియు స్పెషల్ రూమ్స్ ప్రారంభకులు

డా. ప్రొఫెసర్ ఎస్.యం. బోస్ గారు,
M.S., F.A.C.S., F.I.C.S., F.A.M.S.,
F.A.C.G., F.I.A.M.S., F.A.I.S.,
Head of Dept. of General Surgery, PGIMER, Chandigarh
President of Association of Surgeons of India

హాస్పిటల్ మరియు ఒ.పి.డి. బ్లాక్స్ ప్రారంభకులు

డా. జెట్టి శేషారెడ్డి గారు
సూపరింటెండెంట్
డాక్టర్ రామచంద్రారెడ్డి ప్రజావైద్యశాల, నెల్లూరు

జనరల్ వార్డు ప్రారంభకులు

శ్రీ టి. మోహన్ రావు గారు
చీఫ్ మేనేజర్, S.B.I. టౌన్ బ్రాంచ్, నెల్లూరు

తాము విచ్చేయ ప్రార్థన.

మా ప్రత్యేకతలు :

- అన్ని క్యాన్సర్ వ్యాధులకు చికిత్స మరియు సలహాలు.
- రక్తనాళాలకు సంబంధించిన ప్రత్యేక ఆపరేషన్లు.
- యాక్సిడెంట్ జరిగినపుడు, బ్లాక్ వలన కాలు గానీ, చేయిగానీ తీసివేయాల్సిన అవసరం వచ్చే కేసులకు ముందుగా Embolectomy, Vascular graphting వంటి ప్రత్యేకమైన ఆపరేషన్లతో అవయవాన్ని కాపాడగలగడం.
- గాల్ బ్లాడర్ రాళ్లకు Minilap Technique ద్వారా ఆపరేషన్లు.
- Fetal Doppler Monitoring తో కాన్పు సదుపాయములు.
- ట్యూబెక్టమీ తర్వాత మళ్లీ పిల్లలు కావాలనుకునే వారికి ట్యూబోప్లాస్టీ ఆపరేషన్ల ద్వారా మళ్లీ సంతానోత్పత్తికి అవకాశం.
- గర్భసంచి పుండుకు ఆపరేషన్ లేకుండా Cryo, Cautery సదుపాయం.
- పేదలకు అతి తక్కువ ఖర్చుతో వైద్యం.

డా|| S. సుమతి, M.B.B.S., D.G.O.,
ప్రసూతి మరియు గర్భకోశ వ్యాధినిపుణులు
(Trained in PGIMER, Chandigarh)

డా|| S. లోకనాథం, M.S.,
జనరల్ సర్జన్ & వాస్కులర్ సర్జన్
(Registrar, PGIMER, Chandigarh, UK Rtn.)



డా. సి. మల్లికార్జున్
M.B.B.S., MDRC.,

శుభాకాంక్షలు

షుగర్ వ్యాధి అంటే ఎక్కువ వ్యయంతో కూడుకున్నది అనుకుంటారు ప్రజలు అందరికీ అందుబాటులో పరీక్షలు చేస్తూ, వైద్యాన్ని అందిస్తున్న

డా. సి. మల్లికార్జున్
సాయి డయాబిటిస్ సెంటర్
గాంధీనగర్, నెల్లూరు

4వ వార్షికోత్సవం జరుపుకున్న శుభసందర్భంలో వారికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

శీతాలం ఉపేంద్ర, సాయికేశవ మెడికల్స్
గుండ్రాతి వెంకటయ్య, సారథి, జగదేవిపేట
చీమకుర్తి వెంకటసుబ్బారావు, కావలి
గ్రంధి రమేష్‌బాబు, వాణి ఫైనాన్స్

రంగప్రవేశం

మొదటి పేజీ తొరవ

వుక్కిరి బిక్కిరి చేసింది. నామినేషన్ వైఫల్యానికి కృష్ణయ్య కంటే అధికంగా బాధపడ్డారు వారు. కాంగ్రెస్‌లో మాత్రం సిఎల్పీ నేత రాజశేఖరరెడ్డి ఈ వార్త వినగానే తలెక్కిపడ్డారు. తాను కోరిన వ్యక్తులకు టిక్కెట్ ఇవ్వలేదని స్వతంత్ర అభ్యర్థి చేత నామినేషన్ వేయించి పార్టీ అభ్యర్థుల విజయావకాశాలు దెబ్బ తీశాడన్న చెడ్డపేరు ఎక్కడ వస్తుందేనని నలిగి పోయాడాయన. ఆ భయంతోనే - కృష్ణయ్య నామినేషన్ పత్రం మాద సంతకం చేయడానికి సిద్ధపడిన ఒక ఎమ్మెల్యేను ఇంటికి పంపించేశారాయన. ఆయన ఆ జాగ్రత్త తీసుకోకుంటే పోటీ తప్పేది కాదు.

కృష్ణయ్య పోటీకి కారణం - ఎమ్మెల్యేగా విరక్తి చెందడమే కావచ్చు నన్నది ఒక అభిప్రాయం. కొమ్మి లక్ష్మయ్య నాయుడు మాద వ్యక్తిగత కోపంతో రాజకీయాలలోకి వచ్చిన వాడాయన. వచ్చినప్పటి నుంచి నియోజకవర్గ రాజకీయాలతో విసిగి వేశారిపోయాడు. ఆయన స్వతహాగా సాత్వికుడు, మృదు బాషి. దానితో జనం ఆయన్ను పీల్చి పిప్పి చేస్తున్నారు. కోట్లు ఖర్చు పెట్టి ప్రతి ఎన్నికలోనూ పార్టీ గెలుపుకు ప్రయత్నం చేస్తున్నా; తన జేబులోని డబ్బుతో కాలువలు, చెరువులు మరమ్మత్తులు చేస్తున్నా; కొన్ని వందల మందికి ఉద్యోగాలు చూపించినా జనానికి తృప్తి లేదు. వ్యాపారాలు సాపారాలు వదలిపెట్టి పొద్దస్తమానం ఆత్మకూరులోనే గడపవల్సి వస్తున్నది. దీని వల్ల మానసిక యాతనతో పాటు, వ్యాపార నష్టాలు కూడా జాస్తి. రాజ్యసభకు వెళ్లిపోతే ఈ చీకాకులు తప్పించుకోవచ్చు; చేయగల్గినంత వరకు నియోజకవర్గానికి ఎవరి వత్తిడులకు లోబడకుండా వుపకారం చేయవచ్చు అని ఆశించి ఈ ప్రయోగం చేయబోయినట్లున్నాడు.

కృష్ణయ్య పోటీలో దిగి వుంటే ఎమ్మెల్యే ఓటు విలువ అమాంతం పెరిగిపోయి వుండేది. ఈ ప్రయత్నం ఇట్లా కొనసాగుతున్నప్పుడే నెల్లూరుకు చెందిన మరొక కుబేరుడు మేనకూరు సుకుమార్‌రెడ్డి రంగ ప్రవేశం చేశాడు. ఆయనకు కేవలం తెలంగాణా రాష్ట్ర సమితికి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రమే మద్దతు; అయినా లెక్క చేయకుండా అసెంబ్లీ ఆవరణంలో తిష్టవేసి కొంత కలకలం సృష్టించాడు. ఆ ఇద్దరితో మాత్రమే సంతకాలు ఆగిపోవడంతో నిరాశపడి వెళ్లిపోయాడు. సుకుమార్‌రెడ్డి మన మెగోరె కుమారుడు. కాంగ్రెస్ అభ్యర్థి తిక్కవరపు సుబ్బరామిరెడ్డిని ఓడించాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రయత్నం చేసినట్లున్నాడాయన. వారి మధ్య కుటుంబ విభేదాలేవో వున్నట్లున్నాయి.

జయప్రద

మొదటి పేజీలో తొరవ

అభిప్రాయం వుండేది ఇంత వరకు; దాన్ని చెరపడానికి ఈ ఎంపిక ఒక అవకాశంగా వాడుకున్నాడు ముఖ్యమంత్రి. గోదావరి జిల్లా రాజకీయాలలో కీలకమైన ముళ్లపూడి కుటుంబీకుడు, కొవ్వూరు మాజీ ఎమ్మెల్యే కృష్ణను ప్రక్కన పెట్టి ఈమెకు అవకాశం కల్పించారు. సినీనటుడు మురళీమోహన్ కూడా ఎంతో ఆశపడుతుండినాడు ఈసారి. చంద్రబాబు సైతం ఒకరిద్దరి దగ్గర ఆయన పేరు ప్రస్తావనకు తెచ్చాడు కూడా. కాని టిక్కెట్ కొచ్చే సమయానికి మురళీమోహనుడు మరుపుకు వచ్చేశాడు. లాల్‌జాన్‌బాషా విషయంలో ఎవరికీ అభ్యంతరాలు లేవు. ఆయన వివాదరహితుడు కావడమే కాదు, పార్టీని కనిపెట్టుకుని బ్రతికేవాడు కూడా కావడం కల్సి వచ్చింది. ఆకారపు సుదర్శన్ నక్కతోక తొక్కినట్లన్నాడు. ఈ పదవిని ఎంత మాత్రం ఆశించలేదాయన. దరఖాస్తు చేసుకోలేదు; ముఖ్యమంత్రిని ఒక్కసారి కూడా కలవలేదు. ఇంట్లో వుంటే పిల్చి, పదవి చేతిలో పెట్టారు.

అభ్యర్థుల ఎంపికలో ఏ ఒక్కరి సలహా, సంప్రదింపులు లేవు. పొలిట్ బ్యూరో షరా మామూలు అన్నట్లు నామమాత్రమే. సీనియర్ మంత్రులతో సైతం మాట సామెతకు కూడా పేర్ల ప్రస్తావన తేలేదు చంద్రబాబు. నా పార్టీ, నా ఇష్టం అన్న ధోరణిలో జరిపించాడు. ఆయన నిర్ణయాన్ని ప్రశ్నించే సాహసం ఎవరిలోనూ లేదు.

అయితే ఎమ్మెల్యేలలో మాత్రం ఇది తీవ్రమైన అసంతృప్తికి దారి తీస్తున్నది. మంత్రివర్గ విస్తరణ నాటి వలె ఎమ్మెల్యేలు బయటపడక పోయినా అసెంబ్లీ వరండాలలో వారు ముక్కు చీదేస్తూ, పళ్లు కొరుకుతూ కాలుగాలిన పిల్లుల వలె తిరగడం కన్పించింది. నేరుగా చెప్పే సాహసం ఎవరిలోనూ లేదు, అట్లని మౌనంగా వుండడానికి మనసు ఒప్పదు. పెద్ద ఇరకాటమే పాపం.

చంద్రబాబును తమ కుల పెద్దగా భావించే కోస్తా జిల్లాల కమ్మ వర్గాలలో ఈ అసంతృప్తి అధికంగా వుంది. తమ స్వంత పార్టీ అనే నమ్మకంతో ఏళ్ల తరబడి దాన్ని తమ భుజాల మీద మోస్తున్నప్పటికీ చంద్రబాబు తమను గుర్తించడం లేదని వారు ఆక్రోశపడుతున్నారు.

సుబ్బరామరెడ్డి

2వ పేజీలో తొరవ

మునిసిపల్ అనామకులు... ఇట్లా అన్ని వర్గాల ముఖ్యులతో, అన్ని రంగాల ప్రముఖులతో సుబ్బరామరెడ్డికి సన్నిహిత సంబంధాలు వుంటాయి. నెల కొక సారైనా ఏదో ఒక వంకతో ఒక డిన్నర్ పార్టీ జరపడం, దానికి దేశ స్థాయిలో ఆయా రంగ పెద్దలను పిల్చించి ఆతిథ్యమివ్వడం ఆయనకు ఇష్టమైన కార్యక్రమం. ఈ విందులకు వచ్చే వారిలో రాజకీయ విభేదాలు వుండవు. సమాజ్‌వాది పార్టీ ములాయం, బీహార్ లల్లూప్రసాద్, సిపిఎం సీతారాం ఏచూరి, కాంగ్రెస్ ప్రణబ్‌ముఖర్జీ, డిఎంకె మురసోలి మారన్, బిజెపి అద్వాని, సమతా జైట్లీ... ఇట్లా అన్ని పార్టీల నేతలు దర్శనమిస్తారిక్కడ. ఇటీవల బొంబాయిలో ఆయన జరిపిన ఒక విందు సమావేశానికి రతన్‌టాటా, అంబాని సోదరులిద్దరు, గోద్రెజ్, రుయా, మఫత్‌లాల్, బిర్లా తదితర పారిశ్రామిక సంస్థల అధినేతలందరూ హాజరైనారు. హిందూస్థాన్ టైమ్స్, టైమ్స్ ఆఫ్ ఇండియా, పయనీర్, నవభారత్ టైమ్స్, ఇండియా టుడే తదితర పత్రికా సంపాదకులందరూ కన్పిస్తారు ఆయన విందులలో. అమెరికా నుంచి సౌత్ ఆఫ్రికా వరకు రాని రాయబారులు వుండరు. క్యాబినెట్ సెక్రటరీ నుంచి అందరు ఐఎఎస్ అధికారులకు వాటిలో పాల్గొనడం ఒక పెద్ద వేడుక కార్యక్రమం.

ఈ సన్నిహిత సంబంధాలు క్రమక్రమంగా సుబ్బరామరెడ్డికి ఢిల్లీ రాజకీయ వర్గాలలో కీలక ప్రాధాన్యత సంతరించి పెడుతున్నాయి. దీనికి తగినట్లు ఇటీవల జరిగిన పంజాబ్ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రచార భారం మొత్తం ఆయనే మోశాడు. సినీ నటులు పూనమ్ థిల్లాన్, గోవిందా



ఇటీవల బొంబాయిలో జరిగిన వివాహ వార్షికోత్సవ వేడుకలలో సుబ్బరామరెడ్డి దంపతులను అభినందిస్తున్న మహారాష్ట్ర ముఖ్యమంత్రి విలాసరావు దేశ్‌ముఖ్. సుబ్బరామరెడ్డిని ఇటువంటి ప్రభుత్వేతరులతో అసలుమీకు సాన్నిహిత్యం వుంది

పంటి వారిని ఒప్పించి, ప్రతి వారితో కాంగ్రెస్ ప్రచార సభలు నిర్వహించాడు. వాల్‌పోస్టర్ నుంచి పత్రికా ప్రకటనల వరకు తానే చూశాడు. మొత్తం ఖర్చు జేబులోనుంచే. ఈ ప్రయత్నం ఫలించి పంజాబ్‌లో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో సోనియాగాంధీ గుడ్ లుక్స్‌లో పడి పోయాడాయన. ఢిల్లీలో కాంగ్రెస్ ప్రతినిధులు ప్రతి రోజూ జరిపే పత్రికా విలేఖరుల సమావేశం నిర్వహణ కూడా సుబ్బరామరెడ్డిదే.

రాష్ట్రం నుంచి ఎఐసిసి వ్యవహారాలలో ఇంతగా చొరవ చూపే నాయకులెవరూ లేరు. దానితో సుబ్బరామరెడ్డి కృషికి తగిన గుర్తింపు లభిస్తున్నది. సుబ్బరామరెడ్డి రాజ్యసభలో వుంటే పార్టీకి ఉపయోగపడతాడు అనే అభిప్రాయంతో ఇప్పుడి బహుమానం ఇచ్చినట్లున్నారు సోనియాగాంధీ. అందరి వలె ఆయనా ఈ టిక్కెట్ కోసం ప్రయత్నం చేసిన మాట నిజమే కాని, తీరా ప్రకటన వెలువడే సరికి ఢిల్లీలోనే లేడు. విశాఖపట్నంలో శివరాత్రి సందర్భంగా కోటి లింగాలతో రుద్రాభిషేకం చేస్తున్న సమయంలో ఆయన పేరు ప్రకటన వెలువడింది. సుబ్బరామరెడ్డి ప్రతి సంవత్సరం జరిపే ఆధ్యాత్మిక కార్యక్రమం ఇది. దాదాపు లక్ష మంది విశాఖవాసులు పాల్గొంటారు ఇందులో. యాగం చేయడానికి రుత్విక్కులు, పూజకు పురోహితులు వుండరు; మొత్తం ఆయనే. అన్ని మంత్రాలు ఆయనకు కంఠోపారం. శివుడికి సంబంధించిన ఏ పూజ అయినా పెద్ద పెద్ద పురోహితులు ఆయన ముందు వెల వెల పోవాల్సిందే. శివ పూజ సమయంలో శుభ వార్త వచ్చిందంటే - ఆయన్ను సోనియాతోపాటు, శివుడు కూడా అనుగ్రహించాడనుకోవాలి.

తలపెట్టిన పని పూర్తి చేయాలన్న పట్టుదల, చేస్తున్న పని పట్ల చిత్తశుద్ధి వుంటే ఎంతటి కష్ట కార్యమైనా సులభంగా సాధించవచ్చునన్నదానికి సుబ్బరామరెడ్డి గారి జీవితమే ఒక ఉదాహరణ. రాజ్యసభ సభ్యత్వం ఆయన భావి రాజకీయ ప్రాభవానికి ఒక సూచన మాత్రమే. ఆయనకు మా అభినందనలు.

డా॥ బి.యస్.ఆర్. హాస్పిటల్, ఆత్మకూరు, నెల్లూరు జిల్లా

శ్రీ షిరిడిసాయి రూరల్ వెల్‌ఫేర్ & మెడికల్ ఫౌండేషన్, నెల్లూరు
షిర్డి, పర్తి సేవాసమితి ఆత్మకూరు వారి ఆధ్వర్యములో

ఉచిత మెగా వైద్య శిబిరము

ఆత్మకూరులో గుండెజబ్బులు, కంటి జబ్బులు మరియు మధుమేహవ్యాధుల ఉచిత మెగా వైద్యశిబిరము
17.3.2002 తేది ఉదయం 8.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు
స్థలం : ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆత్మకూరు

ఈ శిబిరంలో అమెరికా, బెంగుళూరు, మద్రాసు మరియు నెల్లూరు నుండి వివిధ విభాగముల స్పెషలిస్టులు విచ్చేసి గుండెజబ్బులకు, కంటిజబ్బులకు మరియు షుగర్ వ్యాధులకు సంబంధించి అవసరమైన పరీక్షలు జరిపి ఉచితంగా మందులు ఇవ్వబడును. వచ్చిన రోగులకు ఆత్మకూరు అర్యవైశ్య సంఘంవారు ఆహారప్యాకెట్‌లు ఉచితంగా సరఫరా చేయుదురు. గుండె జబ్బులవారికి ఇ.సి.జి. షుగరు వ్యాధులవారికి రక్త, మూత్రపరీక్షలు ఉచితంగా చేయబడును.

గుండెజబ్బులకు : డా. టి. రామకృష్ణారెడ్డి గారు, యం.డి., ప్రఖ్యాత గుండెవ్యాధినిపుణులు, లాస్ ఎంజల్స్ అమెరికా, డా. ఓలేటి ధరణీపతి చౌదరి గారు, యం.డి., గుండెశస్త్ర చికిత్స నిపుణులు, లాస్‌ఎంజల్స్ అమెరికా, డా. బి. భాస్కర్‌రావు గారు, యం.యస్., యం.సి.హెచ్., గుండెశస్త్ర చికిత్స నిపుణులు, బొల్లినేని హాస్పిటల్, నెల్లూరు, డా. యం. విజయకుమార్ గారు, యం.డి., డి.యం., గుండెవ్యాధినిపుణులు, విజయ హాస్పిటల్, మద్రాసు, డా. పి. శ్రీనివాసరాజు గారు, యం.డి., డి.యం., గుండెవ్యాధి నిపుణులు, బొల్లినేని హాస్పిటల్, నెల్లూరు, డా. ఎ. అంజనీకుమార్ గారు, యం.డి., డి.యం., గుండెవ్యాధి నిపుణులు, సాయిచందన హాస్పిటల్, నెల్లూరు, డా. పి.మురళీశంకర్‌రెడ్డి గారు, యం.డి.,డి.యం., గుండెవ్యాధినిపుణులు, అనసూయ హార్ట్‌కేర్‌సెంటర్, నెల్లూరు.

కంటివైద్యనిపుణులు : డా. కె. జగదీష్‌కుమార్ రెడ్డి గారు, యం.యస్., కంటివైద్యనిపుణులు, కోయంబత్తూరు, డా. బి. కృష్ణమూర్తి గారు, యం.యస్., కంటివైద్యనిపుణులు, డి.ఎస్.ఆర్. హెడ్‌క్వార్టర్స్ హాస్పిటల్ సూపరింటెండెంట్, నెల్లూరు, డా. యస్.కె. రబ్బానిబేగం గారు, యం.యస్., కంటివైద్యనిపుణులు, బొల్లినేని హాస్పిటల్, నెల్లూరు, డా. బి. శివప్రతాప్‌రెడ్డి గారు, యం.యస్., లలిత ఐ హాస్పిటల్, బృందావనం, నెల్లూరు, డా. జి.వి. ప్రసాద్ గారు, యం.యస్., ప్రసాద్ ఐ హాస్పిటల్, పొగతోట, నెల్లూరు, డా. ఏ.వి.యస్. కృష్ణప్రసాద్ గారు, డి.ఓ., ఏ.వి.యస్. ఐ హాస్పిటల్, ఇందిరాభవన్ రోడ్డు, నెల్లూరు, డా. డి. మల్లికార్జునరెడ్డి గారు, యం.యస్., డి.ఓ., యం.యస్., మమత ఐ క్లినిక్, శంకర అగ్రహారం, నెల్లూరు, డా. ఎ.యస్.కె. రెడ్డి గారు, యం.యస్., అరవింద నేత్రాలయం, కస్తూరిదేవి నగర్, నెల్లూరు

మధుమేహవ్యాధి నిపుణులు : డా. ఐ. అనిల్‌కుమార్ రెడ్డి, డి.డయాబ్., అనిల్ డయాబిటిస్ సెంటర్, నెల్లూరు, డా. సి. మల్లికార్జున రెడ్డి గారు, డి.డయాబ్., శ్రీ సాయి డయాబిటిస్ సెంటర్, నెల్లూరు, డా. వి. సురేష్‌రెడ్డి గారు, డి.డయాబ్., మోడరన్ డయాబిటిస్ సెంటర్, నెల్లూరు.

కంటి జబ్బులవారికి బొల్లినేని హాస్పిటల్, అమెరికన్ హాస్పిటల్ మరియు డి.యన్.ఆర్. హెడ్‌క్వార్టర్స్ హాస్పిటల్స్ నందు శుక్లములు తీసి లెన్స్ అమర్చు ఆపరేషన్స్ ఉచితముగా నిర్వహించబడును.

ఈ సదవకాశమును ఆత్మకూరు మరియు ఈ పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగపరచుకోవలసినదిగా కోరడమైనది.

డాక్టర్ బి. సుందరరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే, ఆత్మకూరు, ఫోన్ : 80277 (R), 80224 (H)

A complete Family Health Care Centre

శ్రీ సాయిపథం హాస్పిటల్స్ మూడుహార్టవీధి,, పొగతోట నెల్లూరు. ఫోన్ : 328981

ప్రథమవార్షికోత్సవ సందర్భంగా మార్చి 19 తేది ఉదయం 9 గం. నుండి సాయంత్రం 6 గం. వరకు **డా. వై. రమేష్‌బాబు,** M.D., గారిచే షుగర్ మరియు బిపిలకు ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించబడును. **డా. వి. రాధామాధవి,** MBBS., DGO., గారిచే ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించబడును మరియు అవసరమైన మందులు ఇవ్వబడును. మా హాస్పిటల్ నందు మీరు పొందగలిగే వైద్యసేవలు. (1) గర్భిణీ స్త్రీలకు పరీక్షలు, సోనోగ్రఫీ ఇంజక్షన్లు, టానిక్ మరియు కాల్షియం సప్లిమెంట్లు ఉచితంగా ఇవ్వబడును. (2) మెన్సస్‌కు సంబంధిత అన్ని సమస్యలకు చికిత్స (అధిక రక్తస్రావం, కడుపు నొప్పి, మొ.) (3) గర్భ సంచిలో గడ్డలు, ముఖద్వారపు పుండు (Erosion Cervix) పరీక్షలు మరియు చికిత్స (4) ముట్లు నిలిచిపోయిన స్త్రీలకు గర్భకోశ మరియు రొమ్ము సంబంధ క్యాన్సర్‌లకు స్క్రీనింగ్ సలహాలు మరియు చికిత్స


జిల్లావార్తలు

5వ పేజీలో తొరవ

నిర్వహణలోని పోలీసులను, ప్రజలను చైతన్య పర్చేందుకు ఓ పాటల క్యాసెట్ తయారీకి ఎస్పీ పూనుకొన్నారు. ఈ క్యాసెట్‌లో తొమ్మిది పాటలున్నాయి. ఈ పాటల్లో ఎస్పీ తప్పుచేయకన్నా... పోలీసన్న పాటను చిన్ని చిన్ని మాటల పొందికలో చక్కగా వ్రాశారు. ప్రఖ్యాత సినీ గాయకుడు నాగూర్ బాబు పట్టు, విడుపులతో దీన్ని పాడడంతో ఈ పాట మళ్లీ మళ్లీ వినాలనిపించే రీతిలో వుంది. ఈ క్యాసెట్‌లో మిగతా ఎనిమిది పాటలను నాయుడుపేటకు చెందిన టీచర్ కె.కృష్ణయ్య వ్రాశారు. వీటిని ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, శైలజ, ఖుషీ ఫేం మురళి, కానిస్టేబుళ్లు ఆనంద్, సురేష్, హోంగార్డ్ భాస్కర్ పాడారు. చెన్నైలోని కోదండపాణి ఆడియో థియేటర్‌లో రికార్డు చేసిన ఈ పాటలకు పోలీసు శాఖలో పనిచేసే దేవకుమార్ సంగీతం అందించగా, నెల్లూరు ఫోర్త్ టౌన్ ఎస్‌ఐ వీరాంజనేయరెడ్డి దగ్గరుండి బరువు బాధ్యతలు మోసి రికార్డింగ్ చేయించారు. త్వరలో విడుదలవుతున్న ఈ క్యాసెట్ ఎస్‌ఐలు న్యాయమైన రేట్లకు అమ్మేలా ఎస్పీ చర్యలు తీసుకోవాల్సి వుంది. లేకుంటే ఎస్పీ (శ్రీనివాసరెడ్డి) వ్రాసిన పాటలని; క్యాసెట్లిచ్చి దండుకోవడంలో మన పోలీసులు సిద్ధహస్తులు కదా?

లక్షా 50వేల ఎకరాల్లో రెండవ పంట!

జిల్లాలో లక్షా 50వేల ఎకరాల్లో రెండవపంట వేసేందుకు ప్రభుత్వం అనుమతిచ్చిందని సమాచార మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి చెప్పారు. 12తేది హైదరాబాద్ నుంచి ఫోనులో మాట్లాడుతూ రెండవ పంటకు నీటికి ఇబ్బంది లేకుండా సరఫరా చేసేందుకు వెలుగోడు రిజర్వాయర్ నుంచి 3.5 టిఎంసిల నీటిని, సోమశిల ప్రాజెక్టుకు విడుదల చేసేందుకు భారీ నీటిపారుదల శాఖామంత్రి కడియం శ్రీహరి ఒప్పుకొన్నట్లు చెప్పారు. నీటిని సరఫరా చేసే విషయంలో నీటి వినియోగదారుల సంఘాలు, నీటిపారుదల శాఖాధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సూచించారు. జూలై 15తేది వరకు సోమశిల నుండి నీరు విడుదలవుతాయని, రైతులు స్వల్పకాలిక పంటలను వేసుకొని నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు. రైతులు జూలై 15తేదీలోగా పంటలు పండించుకొనేలా వ్యవసాయ శాఖాధికారులు సలహా ఇవ్వాలని చంద్ర మోహన్‌రెడ్డి సూచించారు.



అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలని కోరుతూ జిల్లా కలెక్టరుకు వినతిపత్రం సమర్పిస్తున్న జిల్లా మహిళాకాంగ్రెస్ అధ్యక్షురాలు అరుణమ్మ, వార్డు కార్యకర్తలు.

పోస్టాఫీసులో పంగనామాలు

ప్రజలు దాచుకొన్న సొమ్మును దొంగల కన్నా మిన్నగా బ్యాంకులు, పోస్టాఫీసుల్లో ఈ మధ్య దోచుకొంటున్న సంగతి విదితమే. ఆ పరంపరలో భాగంగా ఇందుకూరుపేట సబ్‌పోస్టాఫీసు పరిధిలోని పల్లిపాడు బ్రాంచి పోస్టాఫీసులోని ఎస్‌బి, ఆర్‌డి ఖాతాల్లోని మొత్తాన్ని బ్రాంచి పోస్టుమాస్టర్ కాజేశారు. సేవింగ్ బ్యాంక్ అకౌంట్ 88130 ఎస్.భాగ్యమ్మ ఖాతాలో 10వేలు, ఆర్‌డి ఖాతా 142520 నెంబరు, ఆర్ విశ్వనాధరావుకు సంబంధించిన మెచ్యూరిటీ పైకం 25వేలు ఆయనకు తెలియకుండానే డ్రా చేసేశారు. 142386, 142865 రికరింగ్ డిపాజిట్ ఖాతాల పుస్తకాలల్లోనూ గోల్మాల్ జరిగింది. ఆర్‌పివైఐలలో కూడా జమలు వేయకుండా బ్రాంచి పోస్ట్‌మాస్టర్ తన జేబులో వేసుకొన్నాడట. బిపిఎం ఇంత అవినీతికి పాల్పడినా అతడ్ని కాపాడను నెల్లూరు పోస్టల్ తూర్పు ప్రాంత సబ్ డివిజనల్ ఇన్స్‌పెక్టర్ భారీ మొత్తంలో లంచం దిగమింగి రికార్డులు తారుమారు చేయను సహకరిస్తున్నట్లు తెలిసింది. ఇన్స్‌పెక్టర్ గారిని ప్రసన్నం చేసుకోను ముందు అమ్మగారికి నెయ్యి, చేపలు, రొయ్యలు, నాటుకోళ్లు పట్టుకొని ఇంటి వద్ద బిపిఎంలు వుంటున్నారట. పోస్టాఫీసులపై నమ్మకం పోకుండా వుండాలంటే అవినీతికి పాల్పడిన బిపిఎం, అతనికి సహకరిస్తున్న సబ్‌డివిజన్ ఇన్స్‌పెక్టర్‌పై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత పోస్టల్ ఎస్పీపై వుంది.

కన్నతల్లిని కాటికి పంపిన తనయుడు

వృద్ధాప్యంతో ఎవరూ దిక్కులేని తల్లికి తోడుండి సాయపడాల్సిన కుమారుడే తల్లి మరణానికి కారకుడయ్యాడు. సంగం మండలం జంగాలదొరువు గ్రామంలో కాటుమాని నరసమ్మ (65) ఒంటరి జీవితం గడుపుతూంది. తన కుమారునికి, కుమార్తెలకు వివాహం చేసి ఎవరి కాపురం, వాళ్లు చేసుకునేలా సాయం చేసింది. అయితే సంగంలో నివాసమున్న కుమారుడు రమణయ్య గత నెలలో తల్లి వద్దకు వెళ్లి ఐదు వేల రూపాయలు నగదు అప్పు తీసుకున్నాడు. తనకు అవసరమైనప్పుడు ఇస్తానని చెప్పాడు. 12తేది మహాశివరాత్రి అయినందున నరసమ్మ 10తేది తన కుమారుని వద్దకు వెళ్లి తనకు ఇవ్వాల్సిన నగదు ఇవ్వమని కోరింది. తన అల్లుళ్లు, కూతుళ్లు వస్తారని వాళ్లకు ఖర్చు చేయాలని చెప్పింది. అందుకు కుమారుడు రమణయ్య తన వద్ద నగదులేదని ప్రస్తుతం ఇవ్వలేనని ఖరాఖండిగా చెప్పాడు. అయినా తల్లి తన డబ్బు ఇవ్వాలని భీష్మించింది. దీంతో ఆగ్రహోదగ్రుడైన కుమారుడు తల్లిని దుర్భాషలాడి సలుగురి ముందు ఆమె తలపై కొట్టగా గాయమయ్యింది. అంతే ఇంటికి వెళ్లిన ఆ తల్లి అవమానాన్ని భరించలేక ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. అయితే ఈ మరణాన్ని అందరూ అనారోగ్య మరణంగా చిత్రీకరించటం పలువుర్ని ఆశ్చర్య పరుస్తూంది. కుమార్తెలు కూడా ఈ మృతిపై స్పందించనే లేదు. కలికాలం!

చదువురానివారు ఏ పనికి పనికిరారు

చదువురానివారు రాబోయే రోజుల్లో ఏ చిన్న పనికి కూడా పనికి రాకుండా పోతారని పొదలకూరు ఎంఇఓ బి.మనోహర్‌రెడ్డి అన్నారు. పొదలకూరు మండలం మహమ్మదాపురం గిరిజన కాలనీలో ఆదివారం 20మంది డ్రాప్ అవుట్స్ పిల్లలను వారి తల్లితండ్రులతో మాట్లాడి తిరిగి పాఠశాలలో చేర్పించారు. వీరిలో 7మందిని రెసిడెన్షియల్ బ్రిడ్జ్ కోర్స్ సెంటర్‌లో చేర్పించేటట్టు వారి తల్లితండ్రుల వద్ద హామీ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎంఇఓ మాట్లాడుతూ 14 సంవత్సరాల లోపు వయస్సున్న పిల్లల్ని పనులకు పంపడం చట్టరీత్యా నేరమని, నేడు స్వల్ప సంపాదన కోసం వారి ఉజ్వల భవిష్యత్తును నాశనం చేయకూడదని తల్లితండ్రులకు నచ్చచెప్పారు. అనంతరం డిపెప్ ప్రత్యేక అధికారి నరసయ్య మాట్లాడారు. పొదలకూరు మండలం ముదిగేడు హరిజనవాడ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయుడు స్టాన్లీ ప్రకాష్ ఆధ్వర్యంలో ప్రదర్శించిన 'ఆ దీపం వెలిగింది' నాటిక అందరినీ ఆకట్టుకుంది.

కొమ్మి

5వ పేజీలో తొరవ

పార్టి పరువేం కావాలని నిలదీయగా, లక్ష్మయ్యనాయుడు మొఖం మాడ్చుకొని మారు మాట్లాడక సిఎం ఛాంబర్ నుంచి వెలుపలికి వచ్చారట. రికోలో కోట్లాది రూపాయల అవినీతి జరిగింది. పుల్లనీళ్ల పల్లిలో లక్షలాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమిని దురాక్రమించి రొయ్యల గుంటలు త్రవ్వించడంతో లక్ష్మయ్యనాయుడికి ఆయన సోదరుడు ఆ గ్రామ వీఏఓ సిద్ధయ్యనాయుడు బాగా సహకరించాడు. ప్రభుత్వం వీరిపై లీగల్ చర్యలకు ఉపక్రమించకుండా మందలించి వదిలిపెడితే ఎలా?

జమీన్‌రైతు

తెలుగు వార పత్రిక, వెంకటరమణ హోటల్ మిద్దెపైన, పాగతోట సెంటర్, నెల్లూరు.

అభిమాన పత్రికతో అందుకోండి అద్భుతకానుక

జమీన్‌రైతు చందాదారులందరికీ నూతన సంవత్సర బహుమతి

జమీన్‌రైతు వారపత్రికకు ఇప్పటివరకు వున్న చందాదారులందరికీ, కొత్తగా చందాదారులుగా చేరే వారికి నూతన సంవత్సర కానుకగా ప్లాస్టిక్స్‌లో ప్రఖ్యాతిగాంచిన **అరిస్టో** కంపెనీవారి **సహేలీ జింబో** ట్రావెలింగ్ బాస్కెట్ రూ.120లు ఖరీదు చేసేది అందజేయబోతున్నాం.

2001 డిసెంబర్ 1 తేది నుంచి 2002 మార్చి 31 తేది లోపల చందాదారులుగా చేరే వారందరికీ ఈ కానుక అందుతుంది.

రూ.150ల చందాతో ఏడాదిపాటు జమీన్‌రైతు

రూ. 150/- =  + 

అదనంగా అంతే విలువకల్గిన అరిస్టో కంపెనీవారి సహేలీ జింబో ఉచితం

మీరు చేయవలసిందల్లా ...

- రూ.150లు చెల్లించి జమీన్‌రైతు చందాదారులుగా చేరండి.
- మీకు గాని, మీరు సూచించిన మీ స్నేహితులు, బంధువులకు కాని వారు దేశంలోని ఏ నగరంలో వున్నాసరే వారం వారం జమీన్‌రైతు సరఫరా జరుగుతుంది.
- అదనంగా రూ.120లు విలువ గల అరిస్టో కంపెనీవారి సహేలీ జింబో ట్రావెలింగ్ బాస్కెట్ కానుకగా అందజేయబడుతుంది! అంటే మీరుచెల్లించే చందామొత్తం మీకు తిరిగి వచ్చేస్తుందన్నమాట, పత్రిక ఉచితమని అర్థం!
- 1.12.2001 నుంచి 31.3.2002 మధ్య చందాదారులుగా చేరే కొత్తవారికి, రెన్యువల్ చేసుకొనే పాత చందాదారులకు కూడా కానుకలు అందజేయబడుతాయి.
- తమ బంధువులు, స్నేహితుల కోసం ఒకరు ఎన్ని చందాలైనా చెల్లించవచ్చు. వారందరికీ పత్రిక పంపుతాము. కానుకా అందజేస్తాం! ఇతర నగరాలు, రాష్ట్రాలలో వుండే వారికి పత్రిక పోస్ట్ ఖర్చులు కూడా మేమే భరిస్తాం!
- చందా చెల్లించిన వెంటనే రశీదుతో పాటు కానుక అడిగి తీసుకోండి, ఇతర ప్రాంతాల నుంచి ఎం.ఓ. లేదా డి.డి. ద్వారా చందా పంపేవారు మా కార్యాలయానికి స్వయంగా వచ్చి కానుక స్వీకరించాలి. కానుకను పోస్టులో పంపడం సాధ్యం కాదు. చెక్కుల ద్వారా చందా చెల్లించేవారు బ్యాంకు కమీషన్ రూ.40లు అదనంగా చెల్లించాలి.

సాహసోపేత వాస్తవ వార్తాచిత్రిక
జమీన్‌రైతు పత్రిక

హలో! ఫిట్టింగ్‌మాస్టర్

సైదరాబాద్ సినిమా వార్తలు

ఆ ముగ్గురే ఆదర్శం

తెలుగులో పలు చిత్రాల్లో నటించిన శిల్పాశెట్టి తనకు ముగ్గురు మహిళలు ఆదర్శమంటుంది. ముగ్గురిలో మొదటి వ్యక్తి సుధాచంద్రన్. ప్రమాదంలో కాలు పోగొట్టుకున్నా పట్టుదలతో నృత్యం నేర్చుకొని తాను అనుకున్నది సాధించింది. ఆమె ఆత్మ విశ్వాసం, పట్టుదల ఆమె ముఖంలో కనిపిస్తూ వుంటాయి. రెండోవనిత హేమమాలిని. తాను కోరుకున్న విధంగా జీవితాన్ని ఆమె తీర్చి దిద్దుకోగలిగింది. ఇక మూడో మహిళ రేఖ. జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ముందుకు సాగుతూంది. వీరిని ఆదర్శంగా తీసుకొని తాను చేయాలనుకొన్న పనులు చేస్తానంటుంది శిల్పా.

గోవిందా మౌనవ్రతం

వెకిలి చేష్టల నటనతో తారా పథంలోకి దూసుకవెళ్లిన బాలీవుడ్ హీరో గోవిందా ఈ మధ్య మౌనవ్రతం దాల్చారు. దీనికి కారణం ఈ మధ్య ఈ హీరో గారికి ఒక హిట్టు చిత్రం కూడా లేదు. దీంతో ఆయన ముభావంగా మారిపోయాడు. ఇంట్లో వాళ్లతో కూడా పెద్దగా మాట్లాడటం లేదు. ఇంట్లో గంటల తరబడి పూజలో కూర్చుంటున్నాడు. పూజ పూర్తయ్యాక ధ్యానంలో మునిగి తేలుతున్నాడే గాని ఏ ఒక్కరితో నోరు తెరిచి మాట్లాడడం లేదు.

ఛాన్స్ కొట్టిన మనీషా!

నరసింహ చిత్రం తర్వాత ఏ చిత్రంలోనూ నటించని తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ తాను `బాబా' చిత్రం తీస్తున్నట్లు ప్రకటించారు. ఈ చిత్రంలో హీరోయిన్ ఛాన్స్ కోసం చాలా మంది హీరోయిన్లు ప్రయత్నించారు. రజనీకాంత్ మాత్రం ముందు ఐశ్వర్యారాయ్ డేట్స్ అడిగారట. ఆమె డైరీలో వచ్చే ఏడాది వరకు ఖాళీ లేకపోవడంతో మనీషా కొయిరాలను ఖాయం చేశారు. ఇప్పటికే తమిళంలో సూపర్‌హిట్ చిత్రాలు ఇండియన్, ముదల్‌వన్‌లో నటించిన మనీషా, రజనీ అడగగానే ఈ చిత్రంలో నటించను ఒప్పుకొంది. షూటింగ్ ప్రారంభం కాకమునుపే ఈ చిత్రం తమిళనాడులో ప్రాంతాల వారీగా భారీ రేట్లు చెల్లించి కొనేశారు.



జెండా చిత్రంలో మల్లికార్జునరావు, ఆకృతి, అజ్జు.

ప్రేమికుడే యమకింకరుడు

ప్రేమలోకంలో విహరిస్తుండిన సల్మాన్ - ఐశ్వర్య జంట తెగతెంపులు చేసుకొన్న విషయం బాలీవుడ్‌లో చర్చనీయాంశమయ్యింది. ప్రేమికుడనుకున్న వాడు యముడై వేధించడంతో ఐశ్వర్య సల్మాన్‌కు గుడ్‌బై చెప్పేసింది. దీనికి కారణం సల్మాన్‌నే అని అందరూ నిందిస్తున్నారు. హమ్ దిల్‌కే చుకిసనమ్ చిత్రం షూటింగ్‌లో వీరిద్దరి మధ్య ప్రేమ చిగురించింది. ఆ తర్వాత సల్మాన్, ఐశ్వర్య కలసి పార్టీలకు హాజరు కావడం, ఐశ్వర్య ఇంట్లో జరిగే ప్రతి ఫంక్షన్‌లో అతను ముఖ్యఅతిథి కావడంతో వీరి ప్రేమ బంధం మరింత బలపడింది. ఐశ్వర్య నివసించే ఫ్లాటు దగ్గరకు వచ్చి తాగి గలభా చేయడం, తరచూ ఫోన్ కాల్స్ చేసి న్యూసెన్స్ సృష్టించడం తోపాటు జనవరి 24తేది రమేష్ సిప్పీ చిత్రం షూటింగ్ జరుగుతుండగా అక్కడకు వచ్చిన సల్మాన్ పెద్ద రభస సృష్టించాడు. షూటింగ్ జరుగుతుండగా సెట్‌లోకి వచ్చిన సల్మాన్ - ఐశ్వర్యను బయటకు రమ్మన్నాడు. ఐశ్వర్యతోపాటు సినీ ప్రముఖులంతా నిలువరించి అతడ్ని బయటకు

పాపం "ఐశ్వర్య"

పంపారు. బయటకు వెళ్లిన వెంటనే సల్మాన్ తానే కారు నడుపుతూ అక్కడే నిలబెట్టి వుండిన ఐశ్వర్య కారును ఢీకొట్టి పచ్చడి చేశాడు. ఈ విషయమై ఐశ్వర్య పోలీసులకు ఫిర్యాదు చేసి, తనకు సల్మాన్ నుంచి ప్రాణ రక్షణ కల్పించమంది. దీంతో ముంబాయి క్రైం బ్రాంచ్ అసిస్టెంట్ కమిషనర్ అంబాదాస్, సల్మాన్‌ను పిలిపించి గట్టిగా హెచ్చరించాడు. తాను తాగిన మైకంలో ఈ విధంగా చేశానని సల్మాన్ కమిషనర్‌కు సారీ చెప్పాడట. ఈ వ్యవహారం తర్వాత విసిగివేసారిన ఐశ్వర్య - సల్మాన్‌కు దూరంగా వుండాలనే నిశ్చయించుకున్నట్లు తెలిసింది.

గత్యంతరం లేక మామూలు నటన

లగాన్ చిత్రం ద్వారా పేరు ప్రఖ్యాతులు తెచ్చుకొన్న హీరోయిన్ గ్రేసీ సింగ్ కొన్నాళ్లు ఏ చిత్రాల్లో నటించలేదు. ప్రస్తుతం ఆమె తెలుగులో సంతోషం, తప్పు చేసి పప్పుకూడు చిత్రాల్లో నటిస్తూంది. తప్పు చేసి పప్పుకూడు

కొరవ 11వ పేజీలో

నా పెళ్లి! నా ఇష్టం!!

సిమ్రాన్ తన సోదరీమణులు మోనాల్, జ్యోతిలను పరిశ్రమకు హీరోయిన్లుగా పరిచయం చేసింది. తెలుగులో ఆమెకు సినిమాలు తగ్గినా తమిళ చిత్రాలు దండిగా ఆమె చేతిలో వున్నాయి. ఇటీవల హైదరాబాద్ వచ్చిన సిమ్రాన్ పెళ్లి విషయమై ప్రస్తావిస్తే అందరూ నా పెళ్లి విషయమై ఎందుకు బాధపడి పోతున్నారో అర్థం కావడం లేదు. నా పెళ్లి - నా ఇష్టం. ఈ మధ్య నాకు నా ప్రియుడు రాజసుందరం మధ్య కమల్‌హాసన్ మధ్యవర్తిత్వం చేస్తున్నట్లు పత్రికల్లో వ్రాస్తున్నారు. కమల్‌హాసన్ బిజీ నటుడు. ఆయనకెక్కడ తీరిక వుంటుంది. నేను పెళ్లి చేసుకోవాలను

సిమ్రాన్

కొన్నప్పుడు పత్రికల వాళ్లందర్నీ పిల్చి బహిరంగంగానే పెళ్లి చేసుకొంటానని తెల్చి చెప్పింది. అంత వరకూ ఈ విషయమై తనను వదిలేయమంటూంది.

యుక్తా గొంతెమ్మ కోరికలు

మాజీ విశ్వసుందరి ప్రస్తుతం వెండి తెర మీద వెలుగుతున్న యుక్తాముఖి షూటింగ్‌కు రాగానే కోరుతున్న గొంతెమ్మ కోర్కెలు తీర్చలేక నిర్మాతలు లబోదిబో మంటున్నారు. సెట్‌లోకి రాగానే ఆమెకు ఓ బిలో డైట్ బ్స్ తెచ్చివ్వాలి. అవి వచ్చేలోగానే చికెన్ టిక్కా ముందుండాలి. షూటింగ్ అయ్యే వరకు ఆమె చేసే భారీ ఆర్డర్లకు ప్రతి దినం 40వేలకు పైగా ఖర్చు వుంటుంది. యుక్తాముఖికి ఇచ్చే పారితోషికం, ఆమె వ్యక్తిగత సిబ్బంది ఖర్చు, హోటల్ ఖర్చులు దినవారీ ఖర్చులు భరించే బదులు ఇద్దరు, ముగ్గురు హీరోయిన్లను పెట్టి సినిమా తీయవచ్చని ఆమెతో ప్యాసా చిత్రాన్ని తీయనారంభించిన సీనియర్ నిర్మాత రమేష్‌శర్మ ఆరోపించారు.

భార్య అర్థం చేసుకొంటే భయమెందుకు?

అమ్మాయిలకు హాట్ ఫేవరేట్‌గా మారిన బాలీవుడ్ హీరో హృతిక్‌రోషన్ మీద పూటకో పుకారు పుడుతూనే వుంటుంది. ఈ విషయమై ఇటీవల హైదరాబాద్ వచ్చిన హృతిక్‌ను అడిగితే నేను సుజానేని ప్రేమించి పెళ్లి చేసుకొన్నాను. మావైవాహిక జీవితం ఎంతో సంతోషంగా సాగిపోతోంది. మొదట్లో నా మీద వచ్చే రూమర్లు చదివి సుజానే ఏమనుకుంటుందోనని భయపడ్డాను. అయితే నేను భయపడినట్లుగా ఏమీ జరగలేదు. సుజానే ఇటువంటి వార్తలను మామూలుగానే తీసుకొంటుంది. వాటిని జోకుల్లా చెప్పి నవ్వి నన్ను నవ్విస్తుంటుంది. భార్య అర్థం చేసుకొంటే ఈ వ్యవహారాల్లో ఇంత కన్నా ఆనందమేముందని వివరించాడు.

నవ్వుల పువ్వులతో - నీ ప్రేమకై...

దర్శకుడు ముప్పలనేని శివ `నీప్రేమకై' చిత్రాన్ని పూర్తి హాస్య రసభరిత చిత్రంగా తీర్చాడు. ప్రతి పాత్రను, ప్రతి సన్నివేశాన్ని నవ్వుల మయం చేశాడు. సతీష్ వ్రాసిన ప్రేమ కథను ఆద్యంతం వినోదాత్మకంగా నడిపి అక్కడక్కడా మంచి మలుపులు తిప్పి ప్రేమ స్వరూప స్వభావాల్లో ఎప్పటి కప్పుడు కొత్తదనాన్ని రంగరించి చిత్రాన్ని ఆకర్షణీయం చేశాడు. బాగా నవ్వుకునే అవకాశం కల్పించాడు.

ఈ చిత్రాన్ని సురేష్ ప్రొడక్షన్స్ బ్యానరుపై డి.రామానాయుడు నిర్మించాడు. శ్రీనివాస్, ప్రభు, అంజుల ఈ మూడు పాత్రల మధ్య ప్రేమ కథ రూపుదిద్దుకుంది. మంచి ఊపును అందుకొంది. ప్రేమలోని తీపిని, చేదును, కష్టసుఖాలను చవిచూపింది. శ్రీనివాస్ (వినీత్), ప్రభు (అబ్బాస్) భిన్నమనస్తత్వాలు గల ప్రేమికులు. జీవితాన్ని బాధ్యతాయుతంగా భావించి ఉద్యోగ ధర్మం నిర్వహిస్తూ పైకి ఎదుగుతూ తనకష్టాల్లోనే సుఖాన్ని వెతుక్కుంటాడు శ్రీనివాస్. అంజలి (లయ) అనే అమ్మాయిని పవిత్రంగా ప్రేమిస్తాడు. ఇక ప్రభు బాధ్యతను విస్మరించి జీవితాన్ని తేలికగా తీసుకొని ఏ లక్ష్యమూ లేకుండా ప్రతిక్షణం తన మాటల గారడీతో ఇతరుల సుఖాన్ని దోచుకోవాలనుకునే ప్రమాదకరమైన వాడు. శ్రీనివాస్ ప్రేమించిన అంజలిని తనదాన్నిగా చేసుకునేందుకు చాలా రకాల నాటకాలు ఆడి తన మాటకారితనంతో ఆమెను నమ్మిస్తాడు. అంతే కాదు కోటీశ్వరుడైన ఒక వ్యాపారవేత్త ఏకైక కుమార్తె ప్రియ (సోనియా) మనసును గెలుచుకొని

చిత్ర సమీక్ష

గ్రిద్దలూరు గోపాలరావు

కోటీశ్వరుడు కావాలని ప్రయత్నిస్తాడు. ఈ పరిస్థితుల్లో అంజలి ప్రేమ ఎవరికి దక్కింది? ప్రియ పెళ్లి ప్రభుతో జరిగిందా? అనే అంశాలు ఆసక్తికరంగా సాగితాయి.

శ్రీనివాస్ ప్రేమించిన అంజలిని తనవైపు తిప్పుకొనేందుకు మాయమాటలతో, మోసపు చేతలతో ప్రభు ఆడిన రకరకాల నాటకాలు వినోదాత్మకంగా సాగుతాయి. శ్రీనివాస్ అంజలికి చేసే ప్రతి నమ్మకాన్ని తానే చేస్తున్నట్లు ప్రభు భ్రాంతిని కలిగించటం, ఆమె పుట్టిన రోజుకు శ్రీనివాస్ పంపిన బహుమతిని తానే పంపినట్టు ప్రభు ఆమెను భ్రమింపచెయ్యటం, ఇలా ఆమెకు సంబంధించిన అన్ని ప్రేమ విషయాల్లో శ్రీనివాస్ బదులు ఆమెకు ప్రభు ముఖ్యప్రేమికుడుగా కనిపించేట్టు చెయ్యటం, ఈ ప్రయత్నాలన్నీ, పనులన్నీ సరదాగా నవ్విస్తాయి. ఈ అనుకూలత, అభిమానం, అంజలి మనసును ప్రభువైపు మళ్లించటంతో కథలో ఒక మంచి మెలిక ఏర్పడి సస్పెన్సు సృష్టిస్తుంది. మోసంతో ప్రభు, అంజలిని పెళ్లి పీటల వరకు తీసుకపోవటంతో శ్రీనివాస్ పవిత్ర ప్రేమ ఏమవుతుందోనన్న ఆత్రుతను రేకెత్తిస్తుంది. ఇలా చిత్రం మొత్తం హాస్యభరితమైన సన్నివేశాలతో సస్పెన్సుతో కూడిన అంశాలతో కడుపుబ్బా నవ్విస్తుంది. ఆలోచింపజేస్తుంది.

బాధ్యతను, పవిత్రతను ఎరిగిన యువకుడిగా తన ప్రేమను నిబద్ధతతో సాధించాలనుకొనే నియమబద్ధమైన ప్రేమికుడిగా ఎదిగిన శ్రీనివాస్ పాత్రలో వినీత్ గొప్పగా నటించాడు. ప్రేమ పట్ల నిర్దిష్టమైన ఆలోచన, జీవితంలో ఒక లక్ష్యమూ లేక మాయమాటలతో,

కొరవ 11వ పేజీలో

వారఫలాలు

16.3.2002తేది నుండి 22.3.2002తేది వరకు కుంభంలో బుధుడు; మీనంలో రవి, శుక్రులు; మేషంలో కుజుడు; వృషభంలో శని, రాహువులు; మిథునంలోగురువు; వృశ్చికంలో కేతువు; మేష, వృషభ, మిథునాలలో చంద్రుడు.



మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1పాదం)

ఆర్థిక వ్యవహారాలలో కొద్ది పేచీలు రావచ్చును. ఆదాయం బాగున్నా అదుపులేని ఖర్చులుంటాయి. కుటుంబ ఆత్మీయులకు స్వల్ప అనారోగ్యం ఉంటుంది. రాజకీయ వర్గాల వారికి ఇబ్బందులుంటాయి. వ్యాపార, పెట్టుబడి రంగాలలో అభివృద్ధికి అవకాశాలు లభిస్తాయి. కుటుంబ సమస్యలు రావచ్చును. నూతన వస్తువులు కొంటారు. ఉద్యోగార్థులకు అవకాశాలు వస్తాయి. ఉద్యోగులకు మంచి గుర్తింపు, సమర్థత ఉంటుంది. విద్యా ప్రగతి బాగుంటుంది. అవసరాలకు తాత్కాలికంగా రుణాలు పొందుతారు.



వృషభం

(కృత్తిక2,3,4పాదాలు, రోహిణి, మృగశీర్ష 1,2పాదాలు)

ఆర్థిక పరిస్థితి బాగుంటుంది. అదనపు ఖర్చులు తప్పవు. అనుకున్న పనులు సరిగా జరగవు. స్థిరాస్తుల క్రయవిక్రయాలు వాయిదా పడవచ్చును. వ్యవసాయ, వ్యాపార రంగాలలో మంచి అవకాశాలు వస్తాయి. కుటుంబంలో కొద్దిపాటి పేచీలు రావచ్చును. అప్పుడప్పుడు మనస్తిమితం సరిగా ఉండదు. విద్యార్థులకు మంచి ప్రగతి ఉంటుంది. రాజకీయ వ్యవహారాలలో ప్రోద్బలం బాగుంటుంది.



మిథునం

(మృగశిర3,4పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు)

ఆదాయంతోపాటు ఖర్చులు కూడా పెరుగుతాయి. తండ్రివర్గ బంధువులకు అనారోగ్య బాధలుంటాయి. వాణిజ్య రంగాలలో, పెట్టుబడి రంగాలలో మంచి అవకాశాలు లభిస్తాయి. ఉద్యోగులకు బాధ్యతలు అదనంగాలవు. అధికారుల సహకారం బాగుంటుంది. అనుకున్న పనులు అనుకూలంగా జరుగుతాయి. శుభకార్యాలలో పాల్గొంటారు.



కర్కాటకం

(పునర్వసు4పాదం, పుష్య, ఆశ్లేషలు)

ఖర్చులు అధికంగా ఉండి డబ్బు నిలవదు. కొద్ది రుణం చేయవలసి వస్తుంది. బంధువర్గంలో మీపై అనూయ ప్రదర్శిస్తారు. వ్యాపారపరంగా అవకాశాలు తగ్గుతాయి. ఉద్యోగులకు అన్ని విధాల బాగుంటుంది. అధికారుల సలహాలు పొందుతారు. శుభ కార్యాలలో పాల్గొంటారు. సహాయపడగలమని మీమీలు ఇవ్వవలసిన పరిస్థితులుంటాయి.



సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1వపాదం)

ధన సంబంధమైన వ్యవహారాలు పరిష్కారానికి వస్తాయి. బంధువర్గంలో బకరిద్దరు అనారోగ్యం పాలు కాగలరు. ఆదాయం, ఆర్థిక స్థితి బాగుంటుంది. పనులు అనుకూలంగా జరిగినా అప్పుడప్పుడు వత్తిడి ఉంటుంది. స్థితిని పెంచుకొనే అవకాశాలు వస్తాయి. అధికారవర్గం వద్ద మీకు పలుకుబడి పెరుగుతుంది. కుటుంబ సౌఖ్యం బాగుంటుంది.



కన్య

(ఉత్తర 2,3,4పాదాలు, హస్త,చిత్త1,2పాదాలు)

ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. ముఖ్య అనుకూల సమాచారం వింటారు. ఆరోగ్యం మాత్రం సరిగా ఉండదు. వాహనాల ఖర్చులు, వస్తు నష్టం ఉంటుంది. అనుకున్న రుణాలను పొందే మార్గం సుగమమవుతుంది. ఉద్యోగుల బాధ్యతలను చక్కగా నిర్వర్తిస్తారు. అధికారవర్గ సహకారం బాగుంటుంది. పెట్టుబడి రంగాలలో పరిస్థితి బాగుండదు.

పంచాంగం

తేది 16 శనివారం ఉదయం 5.24 గం.లకు కుంభలగ్నాన గృహారంభ వివాహాలకు. శనివారం పగలు 11.44 గం.లకు మిథున లగ్నాన గృహారంభ, వివాహాలకు. తేది 17 ఆదివారం ఉదయం 5.16లకు కుంభలగ్నాన గృహారంభ, వివాహాలకు. ఆదివారం పగలు 11.40గం.లకు ధనుర్లగ్నాన ఉపనయన, వ్యాపార, వివాహాలకు. తేది 21 గురువారం ఉదయం 5.00 గం.లకు కుంభలగ్నాన గృహారంభ, గృహప్రవేశ, వివాహాలకు ముహూర్తాలున్నాయి.

మార్చి తిథులు
ఫాల్గుణ శుక్ల

తేది 16	శని	విదియ	ఉ 10.40గం.వ
తేది 17	ఆది	తదియ	ప 12.25గం.వ
తేది 18	సోమ	చతుర్థి	ప 1.45గం.వ
తేది19	మంగళ	పంచమి	ప2.40గం.వ
తేది 20	బుధ	షష్ఠి	ప 3.00గం.వ
తేది 21	గురు	సప్తమి	ప 2.54గం.వ
తేది 22	శుక్ర	అష్టమి	ప 2.15గం.వ


స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఏ.



తుల

(చిత్ర3,4పాదాలు,స్వాతి, విశాఖ 1,2,3పాదాలు)

వాణిజ్య వర్గాలకు మంచి ప్రోత్సాహం, ఆదాయం ఉంటుంది. కుటుంబ సభ్యులకు అనారోగ్యం ఉంటుంది. రావలసిన బాకీలు లభిస్తాయి. ఉద్యోగులు బాధ్యతలను జాగ్రత్తగా నిర్వహించాలి. రాజకీయ వర్గాలకు నిరాశ, అధికారుల వత్తిడి ఎక్కువగా ఉంటుంది. పెట్టుబడి రంగాలలో లాభాలు రావు. విద్యార్థులకు విద్యాప్రగతి బాగుంటుంది.



వృశ్చికం

(విశాఖ 4పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

అప్పుల వత్తిడి పెరుగుతుంది. ఆశించిన ఆదాయం, ఇతరుల నుండి సహాయ లభించదు. చిన్న చిన్న విభేదాలు ఇతరులతో ఏర్పడతాయి. ఉద్యోగ బాధ్యతలలో జాగ్రత్త అవసరం. అయితే అధికారవర్గ సహకారం బాగుంటుంది. పెట్టుబడి రంగాలలో లాభాలుండవు. విద్యార్థులు పరీక్షలలో జాగ్రత్తపడాలి. రాజకీయ, సాంస్కృతిక రంగాల వారికి అంతబాగా ఉండదు. శుభకార్యాలలో పాల్గొనడం, కొత్త పరిచయాలు, ఇతరుల పనులకు సహాయపడటం జరుగుతుంది.



ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)


వృత్తి, వ్యాపార, ఉద్యోగ రంగాల వారికి ఆదాయం, ఆర్థికస్థితి బాగుంటుంది. కుటుంబంలో కొంత విభేదాలున్నా ప్రమాదం ఉండదు. వాణిజ్య విస్తరణావకాశాలు, రాజకీయవృద్ధికి అవకాశాలు లభిస్తాయి. అనుకున్న పనులు జరిగిపోగలవు. బంధుమిత్రుల సహకారం, రాజకీయ పలుకుబడి బాగుంటుంది. విధి నిర్వహణలో గుర్తింపు, అధికారులతో సన్నిహిత పరిచయాలు పెరుగుతాయి. విద్యార్థులకు ప్రగతి బాగుంటుంది. పెట్టుబడి రంగంలో లాభాలుంటాయి.



మకరం

(ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణ, ధనిష్ఠ 1,2పాదాలు)

అనుకున్న పనులు ముందు వెనుకలుగా జరుగుతాయి. ఆర్థికస్థితి బాగున్నా, అదుపుచేయలేని ఖర్చులుంటాయి. బంధువర్గంతో కొన్ని విషయాలలో విభేదిస్తారు. పెట్టుబడి రంగాలలోగాని, స్థిరాస్తులపైగాని లాభాలుంటాయి. ఆత్మీయులకు అనారోగ్య బాధలు, విద్యార్థులకు విద్యాప్రగతి బాగుంటుంది. ఉద్యోగస్థులకు బాధ్యతలు పెరిగి గుర్తింపు గౌరవాలు పొందుతారు. రాజకీయ పలుకుబడి పెరుగుతుంది. శుభకార్యాలు నిర్ణయం కావచ్చును. మిత్రులకు సహాయపడతారు.



కుంభం

(ధనిష్ఠ 3,4పాదాలు, శతభిష, పూర్వాభాద్ర 1,2,3పాదాలు)

ఆర్థికస్థితి బాగుంటుంది. ఆదాయం పెరుగుతుంది. స్థితి పెంపుదలకు ప్రయత్నాలు జరుగుతాయి. బిడ్డలకు మేలు జరుగుతుంది. వాగ్రూప, ఆర్థిక రూప సహాయం ఇతరులకు చేస్తారు. పెట్టుబడి రంగాలు కలసి వస్తాయి. రాజకీయ ప్రాబల్యం బాగుంటుంది. రావలసిన బాకీలు లభిస్తాయి. అనుకున్న పనులు సాధిస్తారు. కార్య విజయం లభిస్తుంది.



మీనం

(పూర్వాభాద్ర 4పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

బంధువర్గంతో కొద్దిపాటి విభేదాలు ఏర్పడతాయి. న్యాయపరమైన వ్యవహారాలు వాయిదా వేసుకోవడం మంచిది. వ్యాపారంలో చిన్న పొరపాట్లు దొర్లవచ్చును. వృత్తి, వ్యవసాయ, పారిశ్రామిక రంగాల వారికి ఆర్థికస్థితి బాగుంటుంది. విద్యార్థులకు ప్రగతి బాగుంటుంది. రావలసిన బాకీలు కొంత వరకు అందుతాయి. శుభకార్యాలలో పాల్గొంటారు. కొత్త పరిచయాలుంటాయి. ఆరోగ్యం సరిగా ఉండదు. ఉద్యోగులు విధి నిర్వహణలో జాగ్రత్తపడాలి. అధికారుల వత్తిడి ఎక్కువగా ఉంటుంది. నూతన వస్తువులు కొనుగోలు చేస్తారు. శుభకార్య నిర్ణయాలు జరుగవచ్చును.

జనవాణి

3వ పేజీ కొరవ

దీని వల్ల సిబిఐ విచారణ కేవలం కంటితుడుపు చర్య అనవల్సిందే!

నెల్లూరు — కె.అరుణకుమారి

గవర్నర్ తప్పు చేశారు

ఉత్తర్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు సాధించిన సమాజ్‌వాది పార్టీ నాయకుడు ములాయంసింగ్ యాదవ్‌ను ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ విష్ణుకాంత్ శాస్త్రి పిలవక పోవడం అన్యాయం. ఆయన ఒక పథకం ప్రకారం భారతీయ జనతాపార్టీకి మేలు చేయను ఉత్తర ప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలనకు సిఫార్సు చేశారు. రాష్ట్రపతిగా శంకర్‌దయాళ్ శర్మ పదవిలో వున్నప్పుడు లోక్‌సభ ఎన్నికల్లో అతిపెద్ద పార్టీగా అవతరించిన బిజెపి నాయకుడు వాజ్‌పేయిని ప్రభుత్వం ఏర్పాటుకు పిలిచారు. 1989లోను అప్పటి రాష్ట్రపతి వెంకట్రామన్ అతిపెద్ద పార్టీ నాయకుడైన రాజీవ్‌గాంధీని పిలిస్తే, ఆయన తనకు అవకాశం వద్దన్నారు. ములాయంకు గవర్నర్ అవకాశమిచ్చి ఆయన దాన్ని వుపయోగించుకోవడంలో విఫలమైవుంటే రాష్ట్రపతి పాలనకు సిఫార్సు చేసి వుండాల్సింది. గవర్నర్ పదవిలో కూర్చొన్నాక కూడా స్వయంసేవక్ లానే ఇందిరాగాంధీ ప్రియదర్శిని అవార్డు ఇవ్వడం ఆనందదాయకం. రాజ్యలక్ష్మమ్మ రాజకీయాల్లోకి రాకమునుపే వెంకటగిరి, వాకాడుల్లో పలు ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు. జిల్లాలో మొట్ట మొదటి మహిళా ఎమ్మెల్యే అయ్యాక నిత్యం ప్రజాసమస్యల గూర్చి శాసన సభలో గళం విప్పి తన ప్రత్యేకతను చాటుకున్నారు. అవార్డు స్ఫూర్తితో రాజ్యలక్ష్మమ్మ రెట్టించిన స్ఫూర్తితో పనిచేస్తారు. ఆమె భవిష్యత్తులో మరెన్నో అవార్డులు అందుకోవాలని మనసారా కోరుకొంటున్నాను.

నెల్లూరు — పంచిళ్లపల్లి అరుణమ్మ

తరచూ సెలవులనవసరం

భారతదేశంలో ఉన్నత పదవుల్లో వున్న వ్యక్తులెవరైనా మరణిస్తే సంతాప సూచకంగా సెలవులు ప్రకటించడం ఆనవాయితీగా మారింది. ఈ పద్ధతి సమంజసం కాదు. మరణించిన వ్యక్తులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ మౌనంపాటించి నల్ల బ్యాడ్జీలు ధరించి పనుల్లో నిమగ్నమైతే సరిపోతుంది. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ప్రతి దానికి సెలవులు పాటించి విశ్రాంతి తీసుకోవడం మంచిది కాదు. దీని వల్ల పలు కార్యాలయాల్లో పనులు స్తంభించిపోతాయి. జపాన్ వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో సంతాప దినాల్లో వుద్యోగులు, కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి పనిచేస్తారు. జాతిపిత మహాత్మాగాంధీ, ధీరోదత్తనేత లాల్‌బహదూర్ శాస్త్రి వంటి వారు తమ జన్మదినాలు, వర్ధంతులకు సెలవులు ప్రకటించవద్దని చెప్పినా చెవికెక్కించుకొన్నవారు లేరు.

నెల్లూరు — ఎన్.కాత్యాయని

రాజ్యలక్ష్మమ్మకు అభినందనలు

ప్రజా సమస్యల పరిష్కారంలో విశ్రాంతి కోరని శ్రమజీవి, వెంకటగిరి ఎమ్మెల్యే నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మకు ఇందిరాగాంధీ ప్రియదర్శిని అవార్డు ఇవ్వడం ఆనందదాయకం. రాజ్యలక్ష్మమ్మ రాజకీయాల్లోకి రాకమునుపే వెంకటగిరి, వాకాడుల్లో పలు ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు. జిల్లాలో మొట్ట మొదటి మహిళా ఎమ్మెల్యే అయ్యాక నిత్యం ప్రజాసమస్యల గూర్చి శాసన సభలో గళం విప్పి తన ప్రత్యేకతను చాటుకున్నారు. అవార్డు స్ఫూర్తితో రాజ్యలక్ష్మమ్మ రెట్టించిన స్ఫూర్తితో పనిచేస్తారు. ఆమె భవిష్యత్తులో మరెన్నో అవార్డులు అందుకోవాలని మనసారా కోరుకొంటున్నాను.

నెల్లూరు — పంచిళ్లపల్లి అరుణమ్మ

రోటరీక్లబ్ పుణ్యకార్యం

నెల్లూరు బోడిగాడి తోట వద్ద అత్యాధునిక వసతులతో శాశ్వత శ్మశాన వాటిక నిర్మించాలని రోటరీ క్లబ్ తలపోయడం అభినందనీయం. ఉన్నవాళ్లు, లేనివాళ్లు సమానమయ్యేది ఒక్క మరణం ద్వారానే; అదీ శ్మశానంలోనే. నెల్లూరు శ్మశానవాటికల్లో కనీస సౌకర్యాలు లేక ప్రజలు పడే ఇబ్బందులు వర్ణనాతీతం. అటువంటి చోట శవదహన వేదిక, షవర్స్ ద్వారా బూడిద పవిత్ర పెన్నా నదిలో కలపడం, అక్కడకు వచ్చేవారు సేద తీరను ఉద్యానవనం ఏర్పాటు చేయడం, భక్తిగీతాలు వినిపించడం మంచి పనులే. ఈ ప్రాజెక్టుకు మొదటి దాతగా 10లక్షలు విరాళమిచ్చిన పూండ్ల వెంకురెడ్డి అభినందనీయులు. ఈ ప్రాజెక్టుకు ప్రతి నెల్లూరీయుడు సహాయపడితే బాగుంటుంది.

నెల్లూరు — సోలా జానకీదేవి

50 ఏళ్లక్రితం

5వ పేజీ కొరవ

ఇచ్చి చివరన అతను విషం బుచ్చుకున్నట్టు తెలుస్తున్నది.

In the court of the Senior Civil Judge :: Nellore

E.P.No. 5 / 96 O.S.No. 106/88

Sri Krishna Dharmaraja Swamy vari Temple, Moolapet, Nellore, represented by its Executive Officer ... DHr.

Vs.

Vada Mallikarjuna Rao ... JDr.

The Schedule property will be sold in public auction in the E.P. by the Hon'ble Court on 27.3.2002 at 10.30 A.M. and any one can come and bid.

SCHEDULE

Nellore District Registration, Nellore Sub-Registration - Nellore Municipality - Municipal Assessment Nos.30551, 30552 in Arigalavari Street, Fathekhanpet, Nellore bearing Door Nos. 507 and 571, House and Vacant site within the following boundaries : EAST : House of Tammeru Venkateswarlu, SOUTH : House of Arigala Subbaiah, WEST : Raja Veedhi (Street), NORTH : House land of Mekala Rudraiah, about 37 ankaṁams = 247.493 sq.ft. of site and 10 ankanams = 66.89 sq.ft. construction therein and all the rights pertaining thereto.

DHr Value ... Rs. 3,00,000/-
Amin's Value ... Rs. 6,50,000/-
Date of Auction 27.3.2002 at 10.30 AM

K. VIMALA, BA., BL.,
Advocate for DHr., Nellore

నిర్యాణం



మా తల్లిగారైన

ఆమంచర్ల సుశీలమ్మ గారు

7.3.2002 తేది విజయవాడలో స్వర్గస్థులైనారని తెలియచేయడానికి చింతిస్తున్నాము.

దశాహస్యం: 16.3.2002 తేది శనివారం

సమ్మగడ్డ సీతారామయ్య గారి సత్రం, విజయవాడలో జరుగునని తెలియజేయడమైనది.

కుమారులు: ఆమంచర్ల ద్వారకనాథ్, ఆమంచర్ల చంద్రశేఖర్
ఆమంచర్ల సుబ్రమణ్యం, ఆమంచర్ల విద్యాసాగర్
(ఫోన్: 0866 - 490167)

కుమార్తెలు: సుగుణ, సుమతి, సునీత

నెల్లూరుసంగతులు

4వ పేజీలో కొరవ

చేస్తున్న నిధులేగాక కళాక్షేత్రం నిధులపై అధికారుల కన్నుబడి దుర్వినియోగం చేయటం దారుణం.

సాహిత్య సభలు

తిక్కన విజ్ఞాన కేంద్రం నేతృత్వంలో ఈ నెల 23తేది నుంచి 27తేది వరకు టౌన్‌హాల్‌లో సాహిత్య సభలు నిర్వహిస్తారు. ఈ సభల్లో మహాభారతంలోని కృష్ణుని పాత్రపై 23తేది నాగళ్ల గురుప్రసాదరావు, 24తేది భీష్ముని పాత్రపై ఆచార్య శలాక రఘునాథశర్మ, 25తేది ద్రోణుడుపాత్రపై సముద్రాల లక్ష్మయ్య మాట్లాడుతారు. 26తేది ధర్మరాజు పాత్రను మువ్వ వృషాద్రిపతి, కర్ణునిపాత్రను ఆచార్య తంగిరాల వెంకట సుబ్బారావు విశ్లేషిస్తారు. సాహితీ అభిమానులలో ఈ కార్యక్రమానికి తరలి రమ్మంటున్నారు తిక్కన విజ్ఞాన కేంద్రం అధ్యక్ష, కార్యదర్శులు మద్దాలి మల్లికార్జునరావు, అగస్త్యరెడ్డి వెంకురెడ్డి.

ఫ్రీ ఇన్సులిన్ క్యాంప్

నెల్లూరు పొగతోటలోని డాక్టర్ సత్యనారాయణమూర్తి డయాబెటిక్ క్లినిక్‌లో మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఉచిత ఇన్సులిన్ క్యాంప్‌ను ఈ నెల 24తేది నిర్వహిస్తున్నారు. మధుమేహ వ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్షలు, రక్తపరీక్షలు, మందులు ఉచితంగా ఇవ్వడంతోపాటు ఇన్సులిన్ కూడా వేస్తామని క్యాంప్ నిర్వాహకుడు డాక్టర్ సత్యనారాయణమూర్తి చెప్పారు. అయితే మధుమేహ వ్యాధిగ్రస్తులు ముందుగానే తమ క్లినిక్‌లో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. మధుమేహ వ్యాధిగ్రస్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకొంటే మంచిది.

జిబ్బులు

4వ పేజీలో కొరవ

మాత్రం ఆత్మకూరు బస్టాండు మీదుగా పంపుతున్నారు. చెన్నై నుంచి వచ్చే వాహనాలు గాంధీనగర్ నుంచి పొదలకూరు రోడ్డు వైకెక్కి, బట్వాడిపాళెం, మునిసిపల్ కార్యాలయం, నాలుగుకాళ్ల మండపం, రంగనాయకులపేట మీదుగా జాతీయరహదారి మీదకు వస్తున్నాయి. ఆత్మకూరు బస్టాండ్, రంగనాయకులపేట రైల్వే బ్రిడ్జి జంక్షన్, పెన్నా బ్రిడ్జి మీదుగా ప్రతినిత్యం ట్రాఫిక్ స్తంభించిపోతోంది. అప్పటికీ ఆత్మకూరు బస్టాండ్ మీదుగా వచ్చే ట్రాఫిక్‌ను బోసుబొమ్మ వద్దకు వెళ్లి తిప్పుకొచ్చే ఏర్పాట్లు చేసినా రోడ్డు దెబ్బతిని వుండడం, ఇరుకుగా వుండడం వల్ల తరచూ ట్రాఫిక్ ఆగిపోతోంది. పది నిమిషాలు ఆగిన వాహనాలు రంగనాయకులపేట గేటు జంక్షన్ చేరడంతో ఆ వైపుగా వచ్చే వాహనాలు ఎటూపోలేక పోవడం, ఇంతలో పెన్న బ్రిడ్జి వరకు వాహనాలు బారులు తీరి పోతున్నాయి. వీటన్నింటిని క్రమబద్ధీకరించను ప్రస్తుత మున్న ట్రాఫిక్ పోలీసుల సంఖ్య ఏ మాత్రం సరిపోవడం లేదు. నెల్లూరు ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌లో ఒక ఆర్ఐ, నలుగురు ఎస్ఐలు, 95 మంది కానిస్టేబుళ్లున్నారు. సెలవులు, కోర్టు డ్యూటీలు, ఇతర డ్యూటీలకు పోను మిగిలిన55మంది ప్రతిదినం విధులకు హాజరవుతుంటారు. ట్రాఫిక్ పోలీసులకు శ్రమ తగ్గించను ట్రాఫిక్ పాయింట్లలో డ్యూటీలు చేసే వాళ్ల వేళలను సైతం ఎస్పీ మార్చారు. ఉదయం 7గంటల నుంచి 9వరకు, 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, ఒంటి గంట నుంచి సాయంత్రం ఐదు వరకు మరొకరు, ఐదు నుంచి రాత్రి 9 గంటల వరకు ఇంకొకరిని నియమించినా ట్రాఫిక్‌ను నియంత్రించలేక పోతున్నారు.

ఈ నెలలో జరుగనున్న రొట్టెల పండగ, రంగడి బ్రహ్మోత్సవాల సందర్భంగా ట్రాఫిక్ ఏ వైపు మళ్లించాలో తెలియక తలలు పట్టుకొన్న పోలీసులు 13తేది వివిధ శాఖాధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి రంగడి బ్రహ్మోత్సవాలు జరిగే పది రోజులు బ్రిడ్జి పనులు ఆపేయాలని కోరారు. దీనితో పాటు ప్రత్యామ్నాయ మార్గాలు కూడా అన్వేషిస్తున్నారు. విజయవాడవైపు వెళ్లే వాహనాలను మనుబోలు నుండి పొదలకూరు సంగం హసనాపురం కలిగిరి మీదుగా కావలి వైపు మళ్లించాలని ఆలోచిస్తున్నారు. లేకుంటే కొత్తూరు మీదుగా నరసింహకొండ రూట్‌లో సంగంకు పంపించాలన్న ఆలోచన సైతం వుంది. కాని ఈ రూట్ కూడా సరిగ్గా లేక పోవడం వల్ల ఏదైనా వాహనం దెబ్బతిన్నప్పుడు ట్రాఫిక్ నిల్చిపోవడం ఖాయం. రంగనాయకులపేట రైల్వే గేటు జంక్షన్‌లోని బర్మాషెల్ గుంట వద్దకు తాత్కాలికంగా ఆత్మకూరు బస్టాండును తరలించాలన్న ఆలోచన సైతం పోలీసులు చేస్తున్నారు. ప్రధానమైన ట్రాఫిక్ పాయింట్ల వద్ద మరుకైన కానిస్టేబుళ్లను నియమించడంతోపాటు ఆత్మకూరు బస్టాండు బర్మాషెల్ గుంట వద్దకు తరలిస్తే ట్రాఫిక్ సమస్య కొద్దిమేర పరిష్కారమవుతుందనాలి.



నెల్లూరు నేతాజీ సైలెట్ స్కూల్ దుత్తలూరులో నిర్మించిన ఉచిత నేత్ర వైద్యశిబిరంలో మాట్లాడుతున్న స్కూల్ కరస్పాండెంట్ యం.వి. సుబ్బారెడ్డి. ప్రక్కన జడ్పీ ఛైర్మన్ చెంచలబాబుయాదవ్, ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి.

చిత్రసమీక్ష

9వ పేజీలో కొరవ


బూటకపు చేతలతో తాను అనుకున్నది సాధించగల పట్టుదల నిండిన ప్రభు పాత్రలో చలాకీగా, చమత్కారిగా అబ్బాస్ చక్కని ప్రతిభను ప్రకటించాడు. మధ్యతరగతి అమ్మాయిగా, తనను అభిమానించి ఆదరించే మనసు కోసం ఆరాటపడే అంజలి పాత్రకు లయ తన నటనతో ప్రత్యేకత కూర్చింది. శ్రీమంతుల పిల్లగా కథలో, కీలకమైన మలుపులు తిప్పే ప్రియురాలుగా ప్రియ పాత్రలో సోనియా రాణించింది. ఎస్టీడి బూత్ సొంతదారు పాత్రలో బ్రహ్మానందం బాగా నవ్వించాడు. రాశి ఫలాల చాదస్తుడుగా ఎవిఎస్ హాస్యం దొర్లించాడు. నిర్మాత డి.రామానాయుడు డాక్టర్ పాత్రను రక్తికట్టించాడు. ఎస్.ఎ.రాజ్‌కుమార్ సంగీతం కమ్మగా వుంది. అందమైన లొకేషన్స్, ఆపందగా వున్న నృత్యాలను వి.జయరాం కెమెరాలో చక్కని సొంపు నింపాడు.

సినిమా

9వ పేజీలో కొరవ

షూటింగ్ గ్యాప్‌లో మాట్లాడుతూ లగాన్ తర్వాత నాకు చాలా అవకాశాలు వచ్చాయి. కానీ అవన్నీ మామూలు వేషాల్లాగే అనిపించాయి. లగాన్ కన్నా మంచి పాత్ర కోసం ఎదురు చూశాను. కాని కొద్ది రోజులకే తెలిసిపోయింది అంతకన్నా మంచి పాత్ర మరి పుట్టబోదని. దీంతో టాలెంట్ ప్రదర్శించే అవకాశం వున్న తెలుగులో నాగార్జున సరసనసంతోషం చిత్రంలో నటించను ఒప్పుకొన్నాను. ఆ తర్వాత నాలుగు హిందీ సినిమాలు, తప్పు చేసి పప్పుకూడు చిత్రాలొచ్చాయి. రొటీన్ చిత్రాలతోపాటు, మంచి పాత్రల కోసం నిత్యం ఎదురు చూస్తుంటానంది.

హృదయపూర్వక హార్దిక అభినందనలు



మా పెద్దాయన

శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి గారి


సతీమణి

శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మి గారు

(శాసన సభ్యురాలు, వెంకటగిరి,
ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలు)

రాజకీయ, సామాజిక, విద్యారంగాలలో
జాతీయస్థాయిలో చేసిన విశిష్టసేవలకు
గుర్తింపుగా అంతర్జాతీయ మహిళాదినోత్సవ
సందర్భంగా, న్యూఢిల్లీ నందు
ఇందిరాగాంధీ ప్రియదర్శిని పురస్కారం
అందుకున్న శుభసందర్భంగా
మా హృదయపూర్వక హార్దిక అభినందనలు
తెలియజేస్తూ ... ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలను
అధిరోహించాలని ఆకాంక్షిస్తూ ... మీ





బుల్లా నాగార్జున రెడ్డి

చేవూరు దేవకుమార్ రెడ్డి





చెన్నైకు చెందిన నీమూరెడ్డి ప్రభాకర్ రెడ్డి కుమార్తె అరుణ, చిత్తూరు జిల్లా కల్లూరుపల్లివాసి కె. వాసుదేవ రెడ్డి కుమారుడు హర్షవర్ధన్ రెడ్డి వివాహం 24 తేది నెల్లూరు విజయలక్ష్మి టాకీస్‌లో జరిగింది.

దిమ్మతిరిగింది

మొదటి పేజీ కొరవ

నేత రాజశేఖరరెడ్డి ఒక రోజు ఢిల్లీ వెళ్లి, సోనియాగాంధీకి తమ కోరికలు నివేదించి వచ్చారు. తతిమా నేతలు కూడా తమ పేర్ల చీటీలు ఇచ్చారు. కాని చివరి కొచ్చేసరికి సోనియాగాంధీ ఈ సిఫార్సు చీటీలు వేటినీ పట్టించుకోలేదు. అంతరంగీకుల సలహా కూడా తీసుకోలేదు; సిడబ్ల్యూసీ సమావేశంలో చర్చించడం వంటి పద్ధతులు పాటించలేదు. నేరుగా తనకు నచ్చిన వారు - టి.సుబ్బరామరెడ్డి, నంది ఎల్లయ్యలను ఎంపిక చేసి, పత్రికల వారికి సమాచారం అందించివేశారు. పాపం ఈ టిక్కెట్ల కోసం పది రోజులకుపైగా ఢిల్లీలో పడిగాపులు కాస్తూ, లక్షలలో హోటల్ బిల్లులు కట్టిన అభ్యర్థులందరికీ ఈ పేర్లు చూడగానే నిరుత్సాహం ఆవహించింది. కాని ఏమీ చేయలేని పరిస్థితి. తుక్కిన పేల వలె గుక్కిరి మిక్కిరనకుండా హైదరాబాద్ తిరుగు విమానాలెక్కేశారు.

అయితే పిసిసి, సిఎల్పీ నేతలకు ఇది జీర్ణించుకోలేని అవమానం. సత్యనారాయణ రావు స్వయంగా తనకే టిక్కెట్ దక్కాలని ఆశపడ్డాడు; రాజశేఖర రెడ్డి తన మిత్రుడు రామచంద్రరావుకు ఇప్పించాలని ముచ్చటపడ్డాడు. ఇద్దరి ఆశలపై నీళ్లు చల్లింది సోనియాగాంధీ. తమ పాత్ర, ప్రమేయం లేకుండా అధిష్టానం నిర్ణయాలు తీసుకుంటే రాష్ట్రంలో పార్టీని నడపడం ఎట్లా సాధ్యమని తమ అంతేవాసుల దగ్గర వాపోవడం తప్ప బయటపడి ఎటువంటి వ్యతిరేక వ్యాఖ్యలు చేయలేదు వీరిద్దరు. కడుపు చించుకుంటే కాళ్ల మీద పడుతుంది అన్నట్లు, మౌనంగా వుండి పోయారు.

నెల్లూరులో తొలి అంతర్జాతీయ
డయాబిటిస్ సదస్సు నిర్వహించిన స్ఫూర్తితో
నేడు నెల్లూరు డయాబిటిస్ ప్రజానీకానికి మరో కానుక!

ఇన్సులిన్ విజ్ఞాన సదస్సు - 2002
మరియు చికిత్స శిబిరం

24-3-2002 తేది ఆదివారం ఉదయం 8-00 గంటల నుండి

- 500 మంది పేషెంట్లకు ఉచితంగా ఇన్సులిన్ ఇంజక్షన్లు.
- డా॥ అనిల్ రచించిన దయాబిటిస్-ఇన్సులిన్ పుస్తకం ఉచితం.
- 18 సంవత్సరాలలోపు పిల్లలకు జీవితాంతం ఉచిత వైద్యం మరియు ఇన్సులిన్.
- డయాబిటిస్‌పై చిత్రాల ప్రదర్శన.
- ఉచిత రక్త పరీక్షలు.



డా॥ అనిల్‌కుమార్‌రెడ్డి. ఐ
షుగర్ వ్యాధి నిపుణులు

నిన్న, నేడు, నిరంతరం నెల్లూరీయుల
ఆరోగ్య సంరక్షణలో...

అనిల్ డయాబిటిస్ సెంటర్
కస్తూరిదేవినగర్, పొగతోట, నెల్లూరు.
ఫోన్ : 326161, 329992.

మీ పేర్లను ఈ నెల 20వ తేది లోపల నమోదు చేసుకోవలెను.

మీ డయాబిటిస్ మీ చేతుల్లో మీ రేపటికోసం

అశ్రునివాళి



శ్రీ మోపూరు పెంచలయ్య, I.R.T.S.

(రిటైర్డ్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, S.C. రైల్వే, విజయవాడ)

ప్రేమామృతమూర్తి, మోపూరు వంశకీర్తి
మా జీవిత చైతన్యదీప్తి

శ్రీ మోపూరు పెంచలయ్య, I.R.T.S., గారు

7.3.2002 తేది గురువారం రాత్రి 10 గంటలకు పరమపదించారు.

మా హృదయాంతరాళాలలో సత్యమై, నిత్యమై నిలిచి వెలిగే పరంజ్యోతిగా
పూజలందుకొనే ఆ మహనీయుని దివ్యస్మృతికి భక్తి పూర్వక నివాళులు

ఉత్తరక్రియలు

21.3.2002 తేది గురువారం ఉదయం, నెల్లూరు, మూలాపేట, కొండదిబ్బవీధిలోని మా స్వగృహమున జరుగును. కావున తెలియజేయడమైనది.

మోపూరు శేషమ్మ (తల్లి) **మోపూరు హైమావతమ్మ** (భార్య)

పినతల్లులు
మోపూరు రామలక్ష్మమ్మ ... మోపూరు ఎర్రమ్మ

కుమారుడు
మోపూరు శ్రీహరి ... ప్రసన్నలక్ష్మి

కుమార్తెలు
ఆములూరు శ్రీలక్ష్మి ... రవిచంద్రబాబు
సముద్రాల భార్గవి ... విజయానంద్

తమ్ముళ్లు
మోపూరు వేణుగోపాలయ్య ... స్వర్ణలత
మోపూరు పెంచలయ్య ... విజయమ్మ
మోపూరు పెంచలయ్య ... రాజేశ్వరి
మోపూరు మోహన్‌కుమార్ ... ప్రసన్న లక్ష్మి

చెల్లెళ్లు
దండిగుంట ఇందిరావతమ్మ ... భవానమ్మ
ఆములూరు సరస్వతి ... బ్రహ్మానందరావు
వల్లూరు కళావతి ... రామమోహన్

Raji Ads, Ph : 327721

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. Ph: 091-861-327354, Offset Printing at Zaminryot Press, Nellore.